పెన్ పవర్
ప్రకాశం

# ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడండి


:ప్రతిపక్షాల అసత్య ప్రచారాల పై ఎమ్మెల్యే ఇంటూరి మాస్ వార్నింగ్

:ప్రజల కోసం పనిచేస్తుంటే బురద జల్లుతారా ?

:ఏడాదిలో కందుకూరు నియోజకవర్గంలో వేగమైన అభివృద్ధి

:పారిశ్రామిక ప్రగతి వైపే కూటమి ప్రభుత్వం పయనం

:ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**కందుకూరు పెన్ పవర్, జూలై 24**

మాట్లాడేటప్పుడు ఇష్టం వచ్చినట్లు మాట్లాడకుండా ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని అసత్య ప్రచారాలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హెచ్చరించారు. గురువారం తన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో గడిచిన 40 ఏళ్లతో పోలిస్తే, ఈ ఏడాదిలో అభివృద్ధి వేగంగా జరిగిందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చల్లని చూపుతో బిపిసిఎల్, ఇండోసోల్ కంపెనీలు ఏర్పాటు కాబోతున్నాయి. ఉపాధి ఉద్యోగ అవకాశాలు వస్తాయని ప్రజలంతా హ్యాపీగా ఉన్నారు. అది సహించలేని వైసీపీ నేతలు లేనిపోని అసత్య ప్రచారాలతో ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇకనైనా వారి తీరు మార్చుకోవాలి. ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి. లేకుంటే చట్టం తన పని తాను చేసుకుపోతుంది అంటూ కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. గతంలో పాదయాత్రలో భాగంగా యువ నాయకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు కందుకూరు నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు కృషి జరుగుతోందన్నారు. ప్రముఖ కంపెనీలైన బిపిసిఎల్, ఇండోసోల్ తో పాటు మరికొన్ని కంపెనీల ఏర్పాటుతో వేల మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. నియోజకవర్గం నుంచి దాదాపు 30 వేలమంది వలసలు వెళుతున్నారని, వారందరికీ ఇక్కడే ఉపాధి దొరికేలా పారిశ్రామికంగా అడుగులు వేస్తున్నామని నాగేశ్వరరావు తెలిపారు. కరేడు భూ సేకరణ విషయంలో, రైతుల ఆవేదనను అధికారులతో కలిసి తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లానని నాగేశ్వరరావు చెప్పారు. కేవలం 4,500 ఎకరాలు మాత్రమే సేకరించేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని స్పష్టం చేశారు. కానీ వైసీపీ నేతలు ఆ గ్రామాలలోకి వెళ్లి అబద్దాలను ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. సోషల్ మీడియాలో పదేపదే అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. లింగసముద్రం మండలంలో జెఎస్ డబ్ల్యూ కంపెనీకి వేలాది ఎకరాలు ధారాదత్తం చేస్తున్నారని ప్రతిపక్షాలు మరో నాటకానికి తెర తీశారని ఇంటూరి నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. 2022లో అప్పటి వైసిపి ప్రభుత్వం హైపవర్ కమిటీని ఏర్పాటు చేసి, కమిటీ నివేదిక ఆధారంగా 2023లో శాంపిల్ తవ్వకాల కోసం జీవో విడుదల చేసిందని తెలిపారు. జెఎస్ డబ్ల్యూ కంపెనీ నుంచి 1.5 కోట్లు డబ్బులు కట్టించుకుని, 11,947 చదరపు మీటర్ల పరిధిలో తవ్వకాలకు అనుమతులు ఇచ్చిందన్నారు. అవన్నీ బయట పెట్టకుండా, తమ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని వైసీపీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావును ఉద్దేశించి నాగేశ్వరరావు ఘాటుగా మాట్లాడారు. రాజకీయ నాయకుడిగా విలువలు కాపాడుకోవాలి తప్ప, ఇలాంటి నీచ రాజకీయాలు చేయొద్దని హెచ్చరించారు. ఇటీవల కందుకూరు పట్టణంలో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంపై అధికార పార్టీ వ్యక్తులు దాడి చేశారంటూ కొందరు కట్టుకథలు ప్రచారం చేశారని ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. అందులో ఎలాంటి రాజకీయ కుట్ర లేదని పోలీసులే తేల్చారన్నారు. దాడులు చేసే సంస్కృతి తమది కాదని, ఇకపై మాట్లాడే ముందు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని ఆమ్ ఆద్మీ పార్టీ జోనల్ ఇంచార్జ్ నేతి ఉమామహేశ్వరరావును ఉద్దేశించి ఎమ్మెల్యే వార్నింగ్ ఇచ్చారు. లేకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. సోషల్ మీడియాలో విచక్షణ లేకుండా, ప్రజలను రెచ్చగొట్టేలా పోస్టులు పెడుతున్నారని అన్నారు. త్వరలో జరగబోయే కందుకూరు మున్సిపాలిటీ ఎన్నికలు, 2029 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ప్రజలు తమ వైపే ఉంటారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగిర్ల నాగరాజు పాల్గొన్నారు.

# చింతల పల్లె లో ఇంటింటికి సుపరిపాలనలో

# తొలి అడుగు కరపత్రాలు పంపిణీ

## చింతల పల్లెలో కార్యకర్తలతో కలిసి కరపత్రాలు పంపిణీ చేసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్.



**కొమరోలు పెన్ పవర్ జూలై 24**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను గురువారం కొమరోలు మండలం చింతల పల్లె గ్రామంలో ఇంటింటికి పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో కూటమి పార్టీల నేతలు కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఆ సందర్భంగా వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా రంజక పాలన సాగిస్తూ ,రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ అమలు చేసిన ప్రజా వ్యతిరేక కార్యక్రమాల ద్వారా రాష్ట్రం అన్ని రంగాలలో పూర్తిగా వెనుకబడిపోయిందని,అంతేగాక ప్రజలు కూడా అష్ట కష్టాలు పడుతూ విసిగిపోయి గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా నెరవేరుస్తూ నారా చంద్రబాబు నాయుడు ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరు ప్రఖ్యాతులు గడిస్తున్నారని అన్నారు .గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తొలి ఏడాదిలోనే కోట్లాది రూపాయల తో గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి చేశారని, రాబోవు నాలుగు సంవత్సరాలలో గిద్దలూరు నియోజకవర్గం ముత్తుముల అశోక్ రెడ్డి నాయకత్వంలో మరింత అభివృద్ధి చెంది రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా పేరు ప్రఖ్యాతులు సాధించగలరని అన్నారు. తన సొంత మండలమైన కొమరోలు మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఆ కార్యక్రమంలో చింతల పల్లె బూత్ ఇంచార్జి ఎల్లాల నాయుడు,కొండయ్య ,రాముడు, తెలుగుదేశం కార్యకర్తలు , ప్రజలు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లు మార్గదర్శకులు గా నిలవాలి

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా






**కలెక్టరేట్**

**ఒంగోలు, పెన్ పవర్ జూలై 24**

పేదరికం లేని సమాజాన్ని రూపొందించటంలో కాంట్రాక్టర్లు కూడా కలిసి రావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఇందుకోసం పీ - 4 పథకంలో ' మార్గదర్శకులు ' గా నిలవాలని కోరారు. రహదారులు - భవనాలు, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్,;;పంచాయతీరాజ్ శాఖల పరిధిలో పనులు చేపట్టే కాంట్రాక్టర్లతో గురువారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పీ - 4 పథకం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ ప్రతినిధులకు జడ్పీ సీఈవో చిరంజీవి ఈ సందర్భంగా వివరించారు. అనంతరం, సమాజంలో అభివృద్ధిపరంగా;;పైస్థాయిలో ఉన్న 10 శాతం ప్రజలు, కిందిస్థాయిలో పేదరికంతో బాధపడుతున్న 20% కుటుంబాలకు పలు రకాలుగా చేయూతనిచ్చి పేదరికాన్ని ఆయా కుటుంబాలు అధిగమించేలా చూడడమే ఈ పథకం ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా చేయూత అవసరమైన కుటుంబాలు మన జిల్లాలో 74 వేలకు పైగా ఉన్నట్లు గుర్తించామన్నారు. వీటిని ' బంగారు కుటుంబాలు'గా పేర్కొంటున్నట్లు చెప్పారు. ఆయా కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలిచే వారిని ' మార్గదర్శకులు ' అని పేర్కొంటున్నట్లు తెలిపారు. మార్గదర్శకులు ఆర్థిక సహాయమే చేయాలన్నది ఈ పథకం ఉద్దేశం కాదని, బంగారు కుటుంబాలు పేదరికాన్ని అధిగమించేలా వివిధ రకాలుగా ' మార్గదర్శకం ' చేయాల్సి ఉంటుందన్నారు. ఆయా అవసరాలను, కుటుంబాలను సచివాలయ సిబ్బంది ద్వారా ఇప్పటికే గుర్తించామన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ సైట్ లో ఈ వివరాలను పొందుపరిచినట్లు చెప్పారు. ఈ జాబితాను అందజేస్తామని, పరిశీలించి అవసరమైన, చేయగల సహాయం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ జాబితాలో లేని కుటుంబాలకు కూడా సహాయం అవసరం అని గుర్తించి తమకు తెలియజేస్తే వాటిని కూడా ఇందులో చేర్చుతామని తెలిపారు. ప్రభుత్వము అందిస్తున్న సంక్షేమ పథకాలకు అదనంగా ఇతర సహాయం ఏమైనా బంగారు కుటుంబాలకు అవసరమని గుర్తిస్తే, ఆ దిశగా సహాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. స్వచ్ఛందంగా మార్గదర్శకులుగా ముందుకు రావాలని, శక్తి మేరకు ఎన్ని కుటుంబాలనైనా దత్తత తీసుకునే వెసులుబాటు ఉందని కలెక్టర్ తెలిపారు. పేద కుటుంబాల్లోని పిల్లలను చదివించడం, ఆయా కుటుంబాలకు అవసరమైన జీవనోపాధి కల్పనకు శక్తి మేరకు కృషి చేయటం, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నావారికి వైద్యం కోసం చేయూతనివ్వటం, అరత ఉన్నప్పటికీ ప్రభుత్వం నుంచి లభించాల్సిన సంక్షేమ పథకాల ప్రయోజనం ఆయా కుటుంబాలకు దక్కనప్పుడు ఈ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లి లబ్ది కలిగేలా చూడటం వంటి సహాయం చేయవచ్చని చెప్పారు. బంగారు కుటుంబాలకు ఉన్న ఆర్థికేతర అవసరాలపై అవగాహన కల్పించవచ్చన్నారు. స్వర్ణాంధ్ర - 2047 కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విజన్ యాక్షన్ ప్లానులో పది సూత్రాలను రూపొందించారని కలెక్టర్ తెలిపారు. పేదరిక నిర్మూలన ఇందులో ఒకటి అని చెప్పారు. పీ - 4 కార్యక్రమం ద్వారా పేదరికం లేని సమాజాన్ని రూపొందించాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలు, ఆశయ సాధనకు అనుగుణంగా సహాయం చేసే శక్తి ఉన్న వారందరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో జడ్పీ సీ.ఈ.వో. చిరంజీవి, సీ.పీ.వో. స్వరూప రాణి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ.;బాల శంకరరావు, ఇరిగేషన్ ఎస్.ఈ.వరలక్ష్మి, ఆర్ అండ్ బి. ఎస్.ఈ. రవి నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దొంగలు .. బాబోయ్.. దొంగలు....



## పట్టపగలే నివాస గృహంలో చోరీ.

## 25 తులాల బంగారం 40 వేల నగదు అపహరణ.

## బయటికి వెళ్లాలంటే భయభ్రాంతులను చెందుతున్న ఇంటి యజమానులు.

## ఏ రోజు ఏమి జరుగుతుందో.



**పెన్ పవర్, కంభం జూలై 24.**

దొంగలు ..బాబోయ్.. దొంగలు రాత్రివేళ చేయాల్సిన పనులు పట్టపగలే చేస్తున్నారు. దీంతో గృహ యజమానులు ఒక్కసారిగా ఉలిక్కి పడుతున్నారు. కంభం పట్టణంలోని కాపవీధిలో గురువారం పట్ట పగలే ఓ నివాస గృహంలో చోరీ చేసి సుమారు 25 తులాల బంగారము రూ 40 వేల నగదు అపహరించకపోయిన సంఘటన జరిగింది. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారు అందజేసిన వివరాల ప్రకారం గృహ యజమాని మద్దూరి పుల్లయ్య కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లారు. ఇంట్లో ఎవరు లేని సమయం లో ఇంటి తాళం పగలగొట్టి న దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బీరువాను ధ్వంసం చేసి అందులో ఉన్న బంగారు ఆభరణాలు నగదును దోచుకుపోయారు .ఒకరా ఇద్దరా అనేది తెలియాల్సి ఉన్నది. సంఘటన జరిగిన తీరు తెలుసుకున్న చుట్టుపక్కల ప్రాంతాల వారు ఆ ఇంటి సమీపంలో పెద్ద ఎత్తున చేరారు. పట్టపగలే జరగడంతో ఎవరి నోట మాట రాలేదు. ఇటీవల జరిగిన చోరీలపై చర్చించుకున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కంభం ఎస్ఐ బి నరసింహారావు సీఐ మల్లికార్జున సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించడం జరిగింది. వెంటనే క్లూస్ టీమ్ ను రంగం లోకి దించారు. బీరువా వద్ద ఉన్న వేలిముద్రలను సేకరించడం జరిగింది. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# కుటాగుళ్ల మహబూబ్ బాషా ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 24**

కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇంచార్జి షేక్ రజ్జాబ్ బాషా సూచనలతో మండల టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు,కెఎస్ఎస్ సభ్యులు కుటాగుళ్ల మహబూబ్ బాషా బూత్ నంబర్ 85 బూత్ కన్వీనర్ బువనేస్వరం సురేష్, బూత్ కో కన్వీనర్ ఆర్ షాన్ ఆధ్వర్యంలో సిఎస్పురం బూత్ నెంబర్ 85 లో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను నిర్వహించారు గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని కరపత్రాలను పంపిణీ చేసి ప్రత్యేక యాప్ లో నమోదు చేశారు ఈ సందర్భంగా కుటాగుళ్ల మహబూబ్ బాషా మాట్లాడుతూ ఏడాది కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గురించి గ్రామ ప్రజలకు వివరించారు రాష్ట్ర అభివృద్ధి ఒక తెలుగుదేశం పార్టీకే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

### లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేసిన వసంత లక్ష్మి







**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జులై 24**

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సతీమణి వసంత లక్ష్మి అన్నారు. మార్కాపురం టౌన్,రూరల్ పరిధిలో గతంలో అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స చేయించుకుని కోలుకున్న వారికి స్వయంగా వారి ఇంటి వద్దకు వెళ్లి సీఎం సహాయనిది చెక్కులు అందజేశారు.సీఎం సహాయనిది చెక్కులు పొందిన వారిలో విప్పర్ల కొండలరావు 1,75,000 రూపాయలు రావి చిన్నక్క రూ 30,786, టౌన్ పరిధిలో నూనె వెంకట రెడ్డి కి 1,40,600 రూపాయలు, మారం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి కి రూ26,084,మాలేపాటి గురవయ్యకి రూ79, 000,డొక్కా భవ్యకి రూ45,000,సయ్యద్ హిదయతుల్లాకి రూ37,000, మొత్తం 5,34,375 రూపాయలను లబ్ధిదారులకి అందజేశారు.

# ఆనికాళ్ళపల్లి పాఠశాలకు విద్యా సామాగ్రి పంపిణీ

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 24**

మండలంలోని ఆనికాళ్ళపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చింతపూడు గ్రామంనకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు గుంటిమడుగు శ్రీనివాస వర్మ సహకారంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె భారతి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, కాపీ రైటింగ్ బుక్స్, ఎక్కాల పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిల్ తదితర విద్యా పరికరాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె భారతి, ఉపాధ్యాయురాలు ఎన్.వి.ఎస్.వి అలేఖ్య, విద్యా కమిటీ చైర్మన్ షేక్ అఫ్రోజ్, అంగన్వాడీ కార్యకర్త షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఐ వి ఆర్ ఎస్ డ్రైవ్‌లో భాగంగా తడి పొడి చెత్త సేకరణ









**పొన్నలూరు పెన్ పవర్ జులై 24**

గురువారం ఉదయం 7.00 గంటల నుంచి మండల కేంద్రమైన పొన్నలూరు గ్రామంలో ఎంపీడీఓ డా.పి.సుజాత ఎం వెంకటేశ్వర్లు యు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యం లో పొన్నలూరు గ్రామపంచాయతీ లో ఐ వి ఆర్ ఎస్ గ్రామలలో జరుగుతున్న చేత్త సేకరణ కార్యక్రమమునకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించడం జరిగింది.ఈ ఐ వి ఆర్ ఎస్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమములో భాగంగా ప్రతి ఇంటి నుండి ఈ చెత్త సేకరణ అనేది సోర్స్ సెగ్రిగేషన్ అనగా తడి చెత్త ,పొడి చెత్త అనేది ఇంటి నుంచి వేరు చేసి సేకరించడం జరగాలని ఆ ఇంటి మహిళలకు, క్లాప్ మిత్రలకు తెలియజేయడం జరిగింది. ఆకుపచ్చ రంగు చేత్త డబ్బా లో వంట చేసినప్పుడు వచ్చే కూరగాయల తొక్కను, మిగిలిపోయిన అన్నం ,ఎండు ఆకులు, ఆకుకూర కాడలు, వ్యర్థాలు కూరగాయలు పాడైపోయిన కూరగాయలు అన్ని ఆకుపచ్చ రంగు డబ్బాలో వేయాలని,నీలం డబ్బా లో ప్లాస్టిక్ కవర్లు, అట్టపెట్టెలు ,చెక్కలు,విద్యుత్ వస్తువులు, గాజువి, ఇతరత్రా పనికిరాని వస్తువులను పొడి చెత్తగా వేయాలని తెలియజేశారు. మందులకు సంబంధించి, ఇంజక్షన్లు, నేప్కిన్ , అన్ని ఎర్ర రంగు డబ్బాలో వేయాలని లేని పక్షంలో ఒక కవర్లో జాగ్రత్తగా వేసి క్లాప్ మిత్రులకు ఇవ్వాలని వివరించడం జరిగింది. పొన్నలూరులోనీ వినాయక నగర్ కాలనీలో ఈ డ్రైవ్ లో ప్రతి ఇంటికి వెళ్లి వివరించడం జరిగినది. తధనంతరం పొన్నలూరు లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అందరూ సందర్శించడం జరిగింది. చెత్త ఆటో, చెత్త రిక్షా తీసుకొని వచ్చి చెత్త ని క్లాప్ మిత్రాలు ఎలా సిగ్రిగేషన్ చేస్తారో అనేది పరిశీలించడం జరిగింది. కుల్లిపోవు స్వభావం ఉన్న పదార్థాలు నాడుప్ పిట్స్ లో వేయాలని , ప్లాస్టిక్ సంబంధించినవి ,గాజువి ,కార్డ్ బోర్డ్స్ ,చెక్కలు అవన్నీ కూడా విడివిడిగా స్మాల్ పిట్స్ లో వేయాలని సూచించడం జరిగింది. సెగ్రిగేషన్ చేసిన కుళ్లిపోయే పదార్థాలన్నీ ఒక్కొక్క క్లాప్ మిత్రాలు మూడు తొట్లు కేటాయించి ఆ తొట్లును రోజుల వారీగా కుళ్ళిన కంపోస్టు తీసుకువచ్చి వర్మి తొట్టే లో మార్చడం, దానిని వర్మీ కంపోస్ట్ గా తయారు చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం వెంకటేశ్వర్లు యు.సుబ్రహ్మణ్యం పొన్నలూరు పంచాయతీ సెక్రెటరీ నారాయణ నాగిరెడ్డి పాలెం పంచాయతీ కార్యదర్శి రమణమ్మ మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం సంబంధించిన స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటికి సంక్షేమం అందించాం

### ప్రతీ గ్రామంలో అభివృద్ధి చేశాం -గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

### కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటికి ప్రజలకు వివరించాలి.

**గిద్దలూరు పెన్ పవర్ జులై 24**

ఏడాది పాలనా కాలంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రతీ ఇంటికి సంక్షేమాన్ని అందించిందని, ప్రతీ గ్రామంలో అభివృద్ధి చేసిందని చేసిన ప్రతీ కార్యక్రమాన్ని సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి తెలియచేయాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నాయకులకు సూచించారు. బుధవారం రాత్రి నియోజకవర్గంలోని మండల నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లతో సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నీ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలను వివరించాలని తెలుపుతూ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి ఇస్తున్నామని,,ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే ఎంతమందికి తల్లికి వందనం అమలు చేశామని, దీపం -2 పథకం పథకాలు అమలు చేసి మూఢు సిలెండర్లు ఇస్తున్నామని ఈ సంక్షేమం స్థానిక నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి తెలియజేయాలన్నారు ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగాలన్నారు. కాకుండా ఆగష్టు 15 న, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,కల్పించబోతున్నామని రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేయబోతున్నామని కూటమి ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాల్లో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఒక ప్రణాళిక వేసుకుని , నిత్యం ప్రజలతో మమేకమై ప్రచారం చేయాలన్నారు. ప్రతి ఇంటికెళ్లి మన ప్రభుత్వం చేసే ప్రతి మంచి ని వివరించాలని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే సంక్షేమం అమలుచేస్తూనే అభివృద్ధిని చేస్తున్నామన్నారు. ఇవే కాకుండా రాజధాని అమరావతి లో



పనులు పరుగులు పెడుతున్నాయని, మరోవైపు పోలవరం పనులు వేగం పుంజుకున్నాయని.,ఇది ఇలాఉండగా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు, ఇదంతాఒక ఎత్తైతే నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి ని కూడా ప్రజలకు వివరించాలన్నారు. నియోజకవర్గంలో ఏడాదిలో 337 మంది కి షుమారు 4కోట్లరూపాయల మేర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం అందించి కార్పొరేట్ వైద్యం అందించామని , కోట్ల రూపాయలతో సిసి రోడ్లనిర్మాణం చేయటం విద్యుత్ సబ్ స్టేషన్ ల నిర్మాణం, లో వోల్టేజ్ పరిస్కారానికి ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం , అభివృద్ధి, పారదర్శక సుపరిపాలన , నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు.

# కూటమి పాలనలో గ్రామాలు అభివృద్ధి, సంక్షేమ పాలన

### డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 24**

గ్రామాలు అభివృద్ధి, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చేలా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పెద్ద గోగులపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను అందిస్తున్న తీరు, భవిష్యత్తులో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ రాబోయే నాలుగేళ్లలో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతుందని, ఉచిత గ్యాస్ సిలిండర్, తల్లికి వందనం పథకం , రేషన్ కార్డులు, పింఛన్లు, ఎన్టీఆర్ గృహ పథకం అనేక పథకాలను చేపట్టారని , త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పునుగుపాటి రవికుమార్,చావా చంద్రశేఖర్, గల్లా చెన్నయ్య, సత్యం, కోనంగి వెంకటకొండయ్య, మల్లికార్జున, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రంథాలయ పితామహులు అయ్యంకి వెంకటరమణయ్య 135వ జయంతి వేడుకలు.


**గుడ్లూరు పెన్ పవర్ జూలై 24**

గ్రంథాలయ పితామహులు చిరస్మరణీయులు స్వర్గీయ అయ్యంకి వెంకట రమణయ్య 135వ జయంతిని పురస్కరిం చుకొని స్థానిక ఎర్రాప్రగడ గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, పుష్పాంజలి ఘటించటమైనదని స్థానిక గ్రంథపాలకులు ఎల్.ప్రభాకర్ రెడ్డి గురు వారం తెలిపారు. ఈ సంధర్భంగా




గ్రంథపాలకులు విద్యార్థులను ఉద్దేశించి అయ్యంకి వెంకటరమణయ్య గారు స్వాతంత్రానికి పూర్వం గ్రంథాలయాలు ఏర్పాటు చేయడానికి ఎన్నో ఉద్యమాలు చేసి, ఊరు వాడల్లో ప్రతి గ్రామంలో గ్రంథాలయం ఉండాలనే సుసంకల్పంతో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందువలన వీరిని గ్రంథాలయ పితామహులుగా గుర్తించడం జరిగిందన్నారు. వీరి కాలంలో చాలా చోట్ల గ్రంథాలయాలు ఏర్పాటు చేసి వాటిని అభివృద్ధి పరచడం జరిగిందని, అలాగే వీరు ఆయుర్వేద, ప్రకృతి వైద్యులుగా మంచి సేవలు అందించారని విద్యార్థులకు తెలియపరచడమైనదన్నారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంచి పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఘనంగా శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి జన్మదిన వేడుకలు



**బేస్తవారిపేట, పెన్ పవర్ జూలై 24:**

బేస్తవారిపేట టౌన్ బీసీ కాలనీ నందు శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చౌడేశ్వరి దేవస్థానం ఆలయ కమిటీ అధ్యక్షులు ముప్పూరి రాము ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారికి అభిషేకం, పంచామృత అభిషేకం, కుంకుమార్చన,మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించమైనది. ప్రత్యేక అలంకరణ శాకంబరీ దేవి దర్శనం భక్తులకు ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం దాదాపు వెయ్యి మంది అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట పట్టణంలోని ప్రజలు ఆలయ కమిటీ నిర్వాహకులు, కమిటీ సభ్యులు ప్రజలు మరియు భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ రమణారెడ్డి

**బేస్తవారిపేట, పెన్ పవర్ జూలై 24:**

మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ - 2 సీవీ రమణారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, పాఠశాల వసతులు, సౌకర్యాలను పరిశీలించారు. రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పలు ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. పాఠశాల పారిశుధ్య అంశాలపై ఆరా తీశారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా








**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 24**

గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు సజావుగా చేపట్టి మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, మునిసిపల్ కమీషనర్లను, పంచాయతీ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన సీజనల్ వ్యాధుల నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు సజావుగా చేపట్టి మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మునిసిపల్ కమీషనర్లు, పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, మెదడువాపు మొదలైన వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు. మలేరియా కేసులు గుర్తించే ప్రక్రియను మెరుగుపరచాలన్నారు. రాపిడ్ టెస్టులలో పాజిటివ్ వస్తే కన్ఫర్మేషన్ టెస్టులు తప్పకుండా చేయాలన్నారు. అన్ని ల్యాబ్‌లలో రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. నీటి గుంటల్లో నీరు నిల్వలేకుండా చూడాలని, నీటిగుంటల్లో దోమల లార్వాలు వృద్ధి చెందకుండా గంబూషియా, గుప్పి చేపలను వదిలిపెట్టాలన్నారు. అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రపరచాలన్నారు. కళాశాలలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, జనావాసాలు పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వెక్టర్ నియంత్రణ, పరిశుభ్రత యాప్ నిర్వహణ కచ్చితంగా అమలుచేస్తూ ఏఎన్ఎం లు, శానిటరీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాలు, ఖాళీ ప్రదేశాల్లో ఎక్కడా కూడా నీరు నిల్వఉండకుండా దోమలు వృద్ధి చెందకుండా ఎక్కడికక్కడ గట్టి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న స్థలాల్లో నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున ఆ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి నీరు నిల్వ ఉండకుండా గుంతలు లేకుండా బాగు చేసుకోవాలని సూచించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మురికి కాలువలు సజావుగా శుభ్రం చేసేందుకు, అన్ని వసతిగృహాల్లోను క్రమంతప్పక దోమల నివారణ మందులను వినియోగించాలని, మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు క్రమం తప్పక పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మంచి నీటి పైప్ లైన్లు ఎక్కడా కూడా దెబ్బతినకుండా చూసుకోవాలని తద్వారా తాగునీరు కలుషితం కాకుండా గమనించాలన్నారు. ఈ సందర్భంగా శాఖలవారీగా చేపట్టాల్సిన కార్యక్రమాల కార్యాచరణను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తొలుత జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, జిల్లా మలేరియా అధికారి దోమల నివారణకు క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. వెంకటేశ్వర రావు,, జిల్లా మలేరియా నిర్మూలన అధికారి డా. మధుసూదనరావు, జడ్పీ సిఇవో చిరంజీవి, ఒంగోలు మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర రావు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, ఇరిగేషన్ ఎస్.ఈ వరలక్ష్మి, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, ఐసిడిఎస్ పీడీ సువర్ణ, డిఆర్డిఎ పీడీ నారాయణ, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాస రావు, బీసీ వెల్ఫేర్ అధికారి నిర్మలజ్యోతి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి వరలక్ష్మి, డిడి మైన్స్ రాజశేఖర్, జిల్లా లోని అన్నీ మునిసిపాలిటీల కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# 9 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

## రూ:9720/- నగదు స్వాధీనం.



**గుడ్లూరు, పెన్ పవర్, జులై24:**

మండలంలోని సాలిపేట గ్రామ పొలాలలో పేకాట ఆడుతున్న 9 మంది పేకాట రాయుళ్లను పోలీసులు పట్టుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై వి.వెంకట్రావు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సాలిపేట గ్రామ శివారు పొలాలలో పేకాట ఆడుతున్నట్టు సమాచారం అందడంతో ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి పేకాట శిబిరంపై దాడి చేసి 9 మంది పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 9720/- రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న వారందరూ కర్లపాలెం, రావూరు గ్రామాలకు చెందిన వారిని ఎస్ఐ తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి, వారిపై కేసు నమోదు చేయడం జరిగినదని ఎస్ఐ వెంకట్రావు తెలియజేశారు. మండలం పరిధిలో ఎక్కడైనా పేకాట, అక్రమ రేషన్ బియ్యం, బెట్టింగ్, అక్రమ మద్యం విక్రయాలు, నిషేధిత గుట్కా వంటివి విక్రయించినట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలతో పాటు, కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై వెంకట్రావు తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ





**గిద్దలూరు పెన్ పవర్ జులై 24**

ప్రకృతి వ్యవసాయంపై గ్రామ వ్యవసాయ సహాయకులు ఉద్యానవన సహాయకులు, పట్టు పరిశ్రమ సహాయకులకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం గిద్దలూరు మండల పరిషత్ హాలు నందు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు రాచర్ల కొమరోలు , బెస్తవారిపేట మండలాలకు చెందిన గ్రామ వ్యవసాయ సహాయకులు ఉద్యానవన సహాయకులు మరియు పట్టు పరిశ్రమ సహాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయకులు ఉద్యానవన సహాయకులు , పట్టు పరిశ్రమ సహాయకులకు ప్రకృతి వ్యవసాయంపై ఇస్తున్న శిక్షణను పొంది మీ గ్రామాలలో రైతులతో మాట్లాడి ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించాలని సూచించారు ప్రకృతి వ్యవసాయం మన వ్యవసాయంలో భాగమే అని ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయానికి సహకరించాలని సూచించారు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు సాగు చేసే విధానం గురించి ఘన ద్రవ జీవామృతాలు మరియు కషాయాల గురించి గ్రామ గ్రామ సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఆర్ వై ఎస్ ఎస్ ఎవ్విసి టి విజయ్ కుమార్ , జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. అనంతరం వారి యొక్క వీడియోలు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు వీడియో వీక్షణ ద్వారా అవగాహన కల్పించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కషాయాల తయారీ వాటి వినియోగం గురించి శిక్షణ ఇచ్చారు . ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మద్ది రెడ్డి పిఎండిఎస్ గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి మెర్సీ గిద్దలూరు మండల వ్యవసాయ అధికారి వై భాస్కర్ రెడ్డి బెస్తవారిపేట మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీ కొమరోలు మండల వ్యవసాయ అధికారి కే రాజశ్రీ , ఏ ఈ ఓ లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# సారథ్యంలోనే రాష్ట్ర అభివృద్ధి

### గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు కొమరోలు పంచాయతీలోని హనుమంతరాయునిపల్లి, రెడ్డి చర్ల పంచాయతీలోని గ్రామాలలో కరపత్రాలు పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు.





**కొమరోలు పెన్ పవర్ జూలై 24.**

కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా విడుదల చేసిన సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను గురువారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొమరోలు సహకార సంఘం చైర్మన్ ముత్తుముల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు కార్యకర్తలు కొమరోలు పంచాయతీలోని హనుమంతురాయినపల్లి గ్రామంలో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ముత్తుముల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని నాయకత్వంలో ఆ పార్టీ కార్యకర్తలు గురువారం హనుమంతరాయుని పల్లెలో పర్యటించి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఆ సందర్భంగా మల్లికార్జున రెడ్డి షేక్ సుభాని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంతోనే రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం సాధ్యమవుతున్నదని పేర్కొన్నారు గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు కష్ట నష్టాలను భరించిన రాష్ట్ర ప్రజలు గత ఎన్నికలలో కూటమి ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు ప్రజలు ఇచ్చిన సంచలనాత్మకమైన తీర్పు తో అధికారం చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు తొలి ఏడాదిలోనే కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశారన్నారు 2014 19 మధ్య కాలంలో గిద్దలూరు శాసనసభ్యులుగా ఉన్న ముత్తుముల అశోక్ రెడ్డి కొమరోలు మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో కూడా కొమరోలు మండలాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మండలం గా తీర్చిదిద్దాలనే ఆశయంతో కృషి చేస్తున్నారని ఇప్పటికే కొమరోలు కోట్లాది రూపాయలతో సిసి రోడ్లు ఏర్పాటు చేశారని అంతేకాక కొమరోలు పట్టణ ప్రజలకు నీటి సౌకర్యం కల్పించాలని ఆశయంతో దాదాపు కోటి రూపాయల వ్యయంతో కొమరోలు లో మరొక ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నారని అన్నారు ఆ కార్యక్రమంలో కొమరోలు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కొమరోలు శ్రీను, షన్ను, కరీముల్లా, యూసుఫ్ (అగ్గి రాముడు),భాష, తోపాటు హనుమంతురానిపల్లె గ్రామ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. కాగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి ఆదేశాల మేరకు, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కొమరోలు సహకార సంఘం చైర్మన్ ముత్తుముల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రెడ్డిచర్ల , మల్లారెడ్డి పల్లె గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మస్తాన్ వలి, షేక్ మొహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఆ కార్యక్రమంలో రెడ్డిచెర్ల మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కోవిలంపాడులో పీ -4 బంగారు కుటుంబాలపై గ్రామసభ





**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 24**

మండలంలోని కోవిలంపాడు గ్రామ సచివాలయంలో పీ -4 బంగారు కుటుంబాలపై పంచాయితీ కార్యదర్శి సురేష్ గ్రామసభ నిర్వహించారు గ్రామసభకు ముఖ్య అతిథులుగా కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు అమడసాని బాల కేశవరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి షేక్ రజ్జాబ్ బాషా, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, శ్రీ నారాయణస్వామి దేవస్థానం కమిటీ మాజీ సభ్యులు పాలపర్తి నారాయణరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో 29 బంగారు కుటుంబాలు అర్హుల జాబితా ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ గ్రామసభ ద్వారా అర్హుల జాబితాను చదివి వినిపించారు జాబితాలో అనర్హులగా ఉంటే గుర్తించి తెలియజేయాలని, ఇంకా మీకు తెలిసిన వాళ్ళు ఎవరైనా అర్హులు ఉంటే గుర్తించి తెలపాలని కోరారు సమాజంలో అట్టడుగున వున్న పేదరిక కుటుంబాలను గ్రామంలోని మార్గదర్శకులకు వివిధ రూపాలలో సహాయం అందించుటకు దత్తత తీసుకొని వారి జీవితాలలో వెలుగులు నింపాలని తెలిపారు. గ్రామాల్లో పేదరికం తగ్గిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పథకంపై గ్రామ ప్రజలకు, ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మార్గదర్శకులు గుర్తింపు కుటుంబాలను దత్తత తీసుకున్నారు ఈగ్రామసభకు గోను రాజశేఖర్ రెడ్డి, చందలూరి బాలకాశయ్య, షేక్ ఖాజావలి, షేక్ నాయబ్ రసూల్, అహ్మద్, షేక్ ఖాదర్ బాషా, షేక్ ఖలీల్, సుభాని గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సి ఎస్ పురం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీఐ భీమానాయక్




**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 24**

మండల కేంద్రమైన సి ఎస్ పురం పోలీస్ స్టేషన్ ను పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని రికార్డుల పరిశీలించారు మండలంలోని కేసుల పురోగతి స్థానిక ఎస్ఐ ఎంకటేశ్వర్లు నాయక్ ను అడిగి తెలుసుకున్నారు సిబ్బంది పనితీరు స్టేషన్ పరిధిలోని పరిసరాలను పరిశీలించారు ఈ సందర్భంగా సిఐ ఎం భీమా నాయక్ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవణా విక్రాయలపై తనిఖీ నిర్వహించి ఉక్కు పాదం మోపాలని , అనుమానస్పద ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టాలని సూచించారు పామూరు సర్కిల్ పరిధిలో గంజాయి ఎక్కడైనా ఎవరైనా విక్రయిస్తే తమకు సమాచారం ఇవ్వాలని సిఐ అన్నారు రోడ్డు భద్రత విషయాల్లో హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని , మైనర్లు వాహనాలు, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలని తెలిపారు పాఠశాలల్లో , గ్రామాలలో గస్తీ నిర్వహించి దొంగతనాలు విద్యార్థుల భద్రతల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరల్డ్ ఎస్ ఎస్ సి అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చెన్నుపల్లి

## అభినందించిన నారాయణచారి

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 24**

వరల్డ్ ఎన్ఆర్ఐ సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ విశ్వకుటుంబ హెడ్ ఆఫ్ ఈస్ట్ ముంబై ఆంధ్రప్రదేశ్ శాఖ ప్రధాన కార్యదర్శిగా చెన్నుపల్లి శ్రీనివాసాచారి నియమితులయ్యారు ఈ సందర్భంగా సిఎస్పురం గ్రామమునకు చెందిన ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ ఉపాధ్యక్షులు వడ్లమాని నారాయణచారి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా



నారాయణ చారి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 195 దేశాలలో ఇప్పటికే ఆర్గనైజేషన్ తో ఉన్న ఈ సంస్థ ద్వారా సమాతన ధర్మం వ్యాప్తి చెందాలని ఉద్దేశంతో ప్రతి రాష్ట్రంలో కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు ఆర్గనైజేషన్ ద్వారా సనాత ధర్మాన్ని కాపాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆశిస్తూ అభినందనలు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంపై ఆర్ ఎస్ కె సిబ్బంది ట్రైనింగ్



**త్రిపురాంతకం పెన్ పవర్ జులై 24**

త్రిపురాంతకం మండలంలోని ఆర్ ఎస్ కె సిబ్బంది ట్రైనింగ్ లో త్రిపురాంతకం మరియు దోర్నాల మండలం ఆర్ ఎస్ కె సిబ్బంది కి ప్రకృతి వ్యవసాయం పైన మూడు రోజుల ట్రైనింగ్ లో భాగంగా ఈరోజు మొదటి రోజు ట్రైనింగ్ ప్రారంభమైనది. ట్రైనింగ్ మొదటగా ప్రార్థన గీతంతో మొదలు చేసుకుని మొదటగా ఆర్ ఎస్ కె సిబ్బందితో ప్రకృతి వ్యవసాయం ఎగ్జామ్ నిర్వహించి వారికి ప్రకృతి వ్యవసాయం పైన ఎంత అవగాహన అనేది తెలుసుకోవడం జరిగింది. ఏ డి ఏ,వెంకటరమణ ప్రకృతి వ్యవసాయంలో ప్రాముఖ్యమైనది పి.ఎం.డి.ఎస్ వేయడం వలన భూమి అనేది ఎన్నో పోషకాలతో సారవంతమై ఒక మొక్క కిరణ జన్య సంయోజక క్రియ ద్వారా మొక్క అనేది 40% కాండం తీసుకుంటుంది 30% వేర్లు తీసుకుంటాయి మిగిలిన 30% అనేది వేర్ల ద్వారా భూమిలోకి పోషకాలను విసర్జిస్తాయనీ తద్వారా భూమిలో పోషకాలు ఉత్పత్తి అవుతాయి. సైన్స్ పరంగా కూడా స్పష్టంగా తెలియపరిచారు. ప్రధాన పంట చుట్టూ వేసేటువంటి బోర్డర్ క్రాప్స్ గురించి ఎర్ర పంటల గురించి చెప్పడం జరిగింది. పీఎండ్స్ వేయడం వలన భూమిలో సారువంతం పెరిగి ఎరువులు,పురుగుల మందులు వాడకం తగ్గుతాయి అదేవిధంగా పంటలో మిత్ర పురుగులు పెరిగి శత్రువు పురుల శాతం తగ్గుతాయి వీటివల్ల పంటకి మంచి లాభాలు వస్తాయి. సార్వత్రిక సూత్రాలలో ఉన్న 365 రోజులు పంటలు వేస్తూ పంట వై విద్యత ప్రతి సూత్రం గురించి చెప్పడం జరిగింది. ప్రతి వి ఏ ఏ పరిధిలో రైతులతో వేపించాలి అదేవిధంగా కూడా వేయాలి అన్ని చెప్పడం జరిగింది. ఎం టి. మద్దయ్యా ప్రకృతి వ్యవసాయాన్ని మహిళా సంఘాల ద్వారా ఎలా తీసుకెల్లె విధానం గురించి వివరించడం జరిగింది. ఇలా వెళ్ళడం వలన ప్రకృతి వ్యవసాయం గురించి రైతులందరికీ తొందరగా చేరడం జరుగుతుంది. డి. అనదురావు గ్రామ సంఘాలలో ఉన్న సప్త సూత్రాలు గురించి చెప్పడం జరిగింది. వై పి. కె. బ్రహ్మయ్య ప్రకృతి వ్యవసాయంలో ఉన్నటువంటి సైన్స్ గురించి చెప్పడం జరిగింది, సైన్స్ బిహాండ్ నేచురల్ ఫామింగ్ వాటి యొక్క అవగాహన తెలపడం జరిగింది. అలవల వెంకట్ రెడ్డి తన పొలంలో వేసినటువంటి ఏటీఎం కూరగాయల మోడల్ గురించి అదేవిధంగా వారి పొలములో వేసినటువంటి ఏ గ్రేడ్ మోడల్ గురించి వారి మాటలలో వారి అనుభవాలను అందరికీ చెప్పడం జరిగింది. ట్రైనింగ్కి హాజరైన వారు ఏ డి ఏ. వెంకట రమణ ఏవో, బి. సంగమేశ్వర్ రెడ్డి ఏవో.జవహర్ నాయక్,దోర్నాల వై పి ,బ్రహ్మయ్య ఎం టి,మద్ధయ్య సిబ్బంది, ఆర్ ఎస్ కె సిబ్బంది.

## మహిళల జీవనోపాదులను మెరుగుపరిచేందుకు వివోఏలు ప్రణాళిక రచించాలి







**అర్ధవీడు, పెన్ పవర్, జూలై 24**

మహిళల జీవనోపాదులను మెరుగుపరిచేందుకు వివోఏలు విపిఆర్ పి యాప్ ద్వారా ప్రణాళికను సిద్ధం చేయాలని ఏపిఎం రమేష్ అన్నారు. గురువారం మండలం కేంద్రమైన అర్ధవీడు మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు మండలంలోని వివోఏలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపిఆర్ పి యాప్ ద్వారా డ్వాక్రా సంఘంలోని సభ్యులు అర్హతలు హక్కుల ప్రణాళిక, జీవనోపాదుల ప్రణాళిక, ప్రభుత్వ ఆస్తులు , సేవలు, మరియు వనరుల అభివృద్ధి ప్రణాళిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక వంటి వాటిని నమోదు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ రంగనాయకులు సీసీలు, విపిఆర్ పి యాప్ గురించి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనిధి మేనేజర్ ఎం రాజేశ్వరి మాట్లాడుతూ అర్ధవీడు మండలానికి నాలుగు కోట్ల 23 లక్షల రూపాయలు టార్గెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క విఓఎలు టార్గెట్ ను పూర్తి చేయాలని కోరారు. సభ్యులకు మాత్రమే శ్రీ నిధి ఇవ్వాలని , ఒకరి బదులు మరొక్కరికి శ్రీనిధి చేయవద్దని కోరారు. శ్రీనిధి రికవరీ ప్రతినెల కచ్చితంగా కట్టాలని కోరారు. ఓడి రాకుండా చూడాలని విఓఎలను కోరారు. ఈ కార్యక్రమంలో సిసిలు శారద, గురువయ్య, రంగయ్య, మండలంలోని వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# సేవలతో ప్రజలకు మరింత చేరువ కావాలి

### గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి

### జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వార్షిక తనిఖీ చేసిన ఐ.జి











**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 2**

పోలీస్ శాఖలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా వినియోగించుకోవడం అత్యంత అవసరమని తద్వారా సేవలతో ప్రజలకు మరింత చేరువ కావాలని గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగాల్లో వార్షిక తనిఖీలను గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి గురువారం నిర్వహించారు. ఈ వార్షిక తనిఖీలలో గుంటూరు రేంజ్ ఐజి జిల్లా పోలీస్ కార్యాలయంలో సందర్శించి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వివిధ సెక్షన్లు, వివిధ రకాల విధులు నిర్వహించే కార్యాలయ అధికారులు, సిబ్బంది వారి వారి విధులు గురించి అడిగి తెలుసుకున్నారు. వారు నిర్వహించే రికార్డులు, పోలీసు సిబ్బంది అర్జీలు, ఉన్నతాధికారులుతో జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలు, రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం నుండి వచ్చిన స్టోర్ ఆర్టికల్స్ వివరాలు మొదలైన వాటిని ఐజీ క్షుణ్ణంగా పరిశీలించి, ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా రికార్డులన్నీ అప్డేట్ గా ఉంచుకోవాలని తెలిపారు. జిల్లా పోలీసు అధికారుల, సిబ్బంది సంక్షేమం, విధి నిర్వహణకు అవసరమైన అంశాలపై సకాలంలో స్పందించేలా సిద్ధంగా ఉండాలని, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్కి, వారి సిబ్బందికి సూచనలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధి, పోలీసు సిబ్బంది సంక్షేమం, కార్యాలయాల పనితీరు తదితర అంశాలను జిల్లా ఎస్పీ ఐజీ కి వివరించారు. అదే విధంగా, జిల్లా నేర రికార్డు బ్యూరో (డీసీఆర్బీ)లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని వారి విధుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి విభాగంలో నిర్వహిస్తున్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. పోలీస్ శాఖలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా వినియోగించుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇక పోలీసు సిబ్బంది కూడా కొత్త సాంకేతికత పై అవగాహన కలిగి ఉండేలా నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, డిజిటలైజేషన్ ద్వారా పారదర్శకత, సమర్థత పెరిగి ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. సిబ్బంది పిల్లల విద్య, ఉద్యోగాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ, ఏదైనా వ్యక్తిగత లేదా విధి సంబంధిత సమస్యలు ఉంటే తెలియచేయాలన్నారు. పోలీసు శాఖ పనితీరు సంతృప్తికరంగా ఉందని ఐజి పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో గుంటూరు రేంజ్ ఐ.జి తో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరావు, ఒంగోలు డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి రమణ కుమార్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా పోలీసు కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామ్మోహన్ రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఎస్సీ/ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, సీఐలు విజయకృష్ణ, నాగరాజు, యం. శ్రీనివాసరావు, శ్రీకాంత్ బాబు, సుధాకర్, జగదీష్, షమీముల్లా, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి, పోలీస్ సిబ్బంది, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవల పట్ల ప్రజలు సంతృప్తి చెందాలి

### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యకాదర్శి కె. విజయానంద్




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 24**

ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యకాదర్శి కె. విజయానంద్ పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి, పీ4 కార్యక్రమం అమలు, డాక్యుమెంట్స్ అప్ లోడ్, ప్రాజెక్ట్స్ భూ సేకరణ తదితర అంశాలపై వివిధ శాఖల రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుక పంపిణీ, పేదలకు గృహ నిర్మాణం, విద్యుత్ సరఫరా, తదితర సేవలలో ప్రజలు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరించి ఆయా సేవల పట్ల ప్రజలు సంతృప్తి స్థాయిని మరింత పెంచేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. విద్యుత్ పంపిణీలో లో ఓల్టేజ్ వంటి ఎటువంటి సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ పంపిణీకి చర్యలు తీసుకోవాలని, ఉచిత ఇసుక పంపిణీ విధానంలో ప్రజలు ఇబ్బంది కలగని రీతిలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పేదల గృహ నిర్మాణంలో వారి సమస్యలు తెలుసుకుని, నిర్మాణ సామాగ్రి, సాంకేతిక సహకారం అందించేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు చూడాలన్నారు. ఆగష్టు, 15 వ తేదీ లోపు రాష్ట్రంలో 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శకుల తో అనుసంధానం చేసి, బంగారు కుటుంబాలు అభివృద్ధి దిశగా పయనించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి బంగారు కుటుంబాల అభివృద్ధికి అవసరమైన 'నీడ్స్ అసెస్మెంట్ సర్వే' నిర్వహించి, వాటిని మార్గదర్శకులకు తెలియజేసి,బంగారు కుటుంబాలను మార్గదర్శిలతో అనుసందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, పీ4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల గుర్తింపు అనుసంధానంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేస్తామని సిఎస్ కు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవిన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లాపరిషత్ సీఈఓ చిరంజీవి, డి ఎస్ ఓ పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మీడియా డివైజ్ డిస్పే బోర్డ్స్ బకాయిలపై ప్రత్యేక దృష్టి -కమిషనర్ పులి శ్రీనివాసులు



**పెన్ పవర్, గుంటూరు, జులై 24**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని మీడియా డివైజ్ డిస్పే బోర్డ్స్ నిర్వహకులు ఈ నెల 31వ తేదీలోపు డిస్పే ఫీజు బకాయిలు మొత్తం చెల్లించాలని, చెల్లించని వారి బోర్డ్ లను ఆగస్ట్ 1వ తేదీ నుండి తొలగిస్తామని కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో మీడియా డివైజ్ డిస్పే బోర్డ్స్ నిర్వహకులతో ఫీజుల బకాయిలపై ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత ఏజన్సీల వారీగా డిమాండ్, బకాయిల వివరాలు అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ ప్రకటనల బోర్డ్స్ ఏజన్సీల నిర్వహకులు ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంతోపాటు గతంలోని బకాయిలు మొత్తం ఈ నెలాఖరులోపు చెల్లించాలన్నారు. వార్డ్ సచివాలయాల వారీగా ఫీజులు చెల్లించిన, చెల్లించని వారి వివరాలతో ఈ నెల 31 సాయంత్రానికి సమగ్ర నివేదిక ఇవ్వాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించామన్నారు. నివేదిక మేరకు బకాయిలు చెల్లించని బోర్డ్ లను సమూలంగా తొలగిస్తామన్నారు. అలాగే సదరు బకాయిల వసూళ్లకు చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో ఆగస్ట్ 1 నుండి అనధికార లేదా బకాయిలు ఉన్న సంస్థల ప్రకటనల బోర్డ్ లు, హోర్డింగ్స్ ఉండడానికి వీలు లేదని, పట్టణ ప్రణాళిక అధికారులు మీడియా డివైజ్ డిస్పే బోర్డ్స్ బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఏసిపి రెహ్మాన్, మీడియా డివైజ్ డిస్పే బోర్డ్స్ నిర్వహకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధిపై ప్రణాళికను రచించండి

### పీ -4 బంగారు కుటుంబాలపై విఓఎల సమావేశంలో ఎంపిడిఓ వీరరాజు

**అర్ధవీడు, పెన్ పవర్ , జులై 24**

పేదల అభివృద్ధిపై ప్రణాళికను రచించాలని వీరరాజు అన్నారు. గురువారం మండల కేంద్రమైన అర్ధవీడు మండల సమైక్య కార్యాలయం నందు వివోఎల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి 4 బంగారు కుటుంబాలపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలన్నారు. సమాజంలో అట్టడుగున వున్న పేదరిక కుటుంబాలను వివిధ రూపాలలో సహాయం అందించుటకు దత్తత తీసుకొని వారి జీవితాలలో వెలుగులు నింపాలని తెలిపారు. గ్రామాల్లో పేదరికం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పథకంపై గ్రామ ప్రజలకు, డ్వాక్రా గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రమేష్ , సీసీలు శారద, గురువయ్య , రంగయ్య , క్లస్టర్ కో ఆర్డినేటర్ రంగనాయకులు, శ్రీనిధి మేనేజర్ రాజేశ్వరి, మండలంలోని వివోఏలు తదితరులు పాల్గొన్నారు.





# బాబు షూరిటీ - మోసం గ్యారంటీ

## వైఎస్ఆర్సిపి నాయకుడు -సయ్యద్ షరీఫ్





**పెన్ పవర్, గుంటూరు, జులై.24.**

1.వార్డ్ సమావేశం లో భాగంగా సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 1 వార్డు ఇంచార్జీ సయ్యద్ షరీఫ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వల్ల ప్రజలు మోసపోయారు చంద్రబాబు నాయుడు తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాడు. ప్రజలకు చేసింది ఏమీ లేదు. అంతా శూన్యం. గుండుసున్న. ఇకనైనా ప్రజలు అర్థం చేసుకొని. అధికారంలో నుంచి దింపేయాలి. వార్డ్ క్లస్టర్ ఇంచార్జీ పునూరి నాగేశ్వరరావు చిలక రమేష్ మద్ది జగన్మోహనరెడ్డి నాగరాజు షఫీ సిరాజ్ రియాజ్ రబ్బానీ నాగుర్ నాసిర్ ఇర్షాద్ గురునాధం కేశవ సుభాని ఫజల్ షరీఫ్ షఫీ మస్తాన్ వలి ఖాదర్ శ్రీమన్నారాయణ వేణు ఖలీల్ అస్మత్ కృష్ణారెడ్డి షంషీర్ గఫ్ఫార్ మరియు వార్డ్ లో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మడ అడవుల దినోత్సవాన్ని జయప్రదంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 24**

మడ అడవుల దినోత్సవం నిర్వహణపై మొక్కలు నాటే ప్రాంతాలను జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. సూర్యలంక తీర ప్రాంతం, నగర వనాన్ని ఆయన పరిశీలించారు. మడ అడవుల దినోత్సవానికి బాపట్ల సూర్యలంకకు ఏపీ ఉప ముఖ్యమంత్రి, పంచాయితీశాఖ మంత్రి కె పవన్ కళ్యాణ్ జిల్లాకు రానున్నారని కలెక్టర్ చెప్పారు. మడ అడవులు వృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా మొక్కలు నాటుతామన్నారు. సూర్యలంకలోని అటవిశాఖ కు చెందిన నగరవనం, సూర్యలంక తీర ప్రాంతంలోని అటవీ భూములను కలెక్టర్ పరిశీలించారు. మడ అడవులు పెరగడం ద్వారా ప్రకృతి విపత్తుల మంచి తీవ్రమైన నష్టం జరగకుండా అరికట్టగలమన్నారు. వాటి ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మంత్రి పర్యటనను జయప్రదం చేయాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా అటవీ శాఖ అధికారి వినోద్ కుమార్, డిపిఓ ప్రభాకర్ డ్వామా పిడి విజయలక్ష్మి, బాపట్ల ఆర్డీవో గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు కేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్

**చిన్నగంజాం,పెన్ పవర్,జులై 24**

న్నగంజాం లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు పొగాకు కొనుగోలు కేంద్రాన్ని గురువారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న, తనిఖీ చేశారు. పొగాకు కొనుగోలు జరుగుతున్న తీరును ఆయన మార్కెట్ ఫెడ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలు మరియు పొగాకులో తేమ శాతాన్ని ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి కొనుగోలు జరుగుతున్న తీరును లవన్న అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ ప్రభాకర్ రావు సిబ్బంది పాల్గొన్నారు.



# అద్భుత ఫలితాలను ఇస్తున్న పి-4 కార్యక్రమం

## ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు

## పి-4 అనేది ప్రభుత్వ పనితీరులో కొత్త ఒరవడి - కలెక్టర్ పి. అరుణ్ బాబు

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 24**

నరసరావుపేట పట్టణ మున్సిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్ (పి-4) కార్యక్రమం లో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:**

ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన లక్ష్యంగా రూపొందించిన పి-4 కార్యక్రమం సమగ్ర అభివృద్ధికి దోహదపడుతోంది అని అన్నారు. బంగారు కుటుంబం పథకం ద్వారా ఆర్థిక స్థిరత్వం, సామాజిక సమానత్వం సాధించవచ్చని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలు రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా అమలవుతున్నాయని వివరించారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేసిన ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. సచివాలయాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిస్తూ, శుభ్రమైన వాతావరణంలోనే ప్రజలకు ఉత్తమ సేవలు అందించవచ్చు అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన పిలుపు ప్రకారం ప్రతి కుటుంబం కనీసం ముగ్గురు కన్నా ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉండాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు.



ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు మాట్లాడుతూ:

పి-4 అనేది పరిపాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే వినూత్న మోడల్. ఇది కేవలం అభివృద్ధి పథకం మాత్రమే కాదు, ప్రభుత్వ పనితీరులో కొత్త ఒరవడి అని అభివర్ణించారు. ప్రైవేటు రంగం, ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రాజెక్టులు వేగవంతంగా, పారదర్శకంగా పూర్తవుతాయని అన్నారు. ప్రతి శాఖ సమన్వయంతో ముందుకు సాగితే పి-



4 ద్వారా గ్రామీణ, పట్టణాభివృద్ధి ఒక్కసారిగా అభివృద్ధి చెందుతుందన్నారు. పి-4 ద్వారా నరసరావుపేట నియోజకవర్గంలో పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, పరిశుభ్రత, అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతమవనున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీలత, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, టిడిపి కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గుంటూరు తూర్పులో కనీవినీ ఎరుగని ప్రగతి -ఎమ్మెల్యే నసీర్

## గడపగడపలో సంక్షేమం వాడవాడలా అభివృద్ధి -ఏడాదిలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయం

## నందివెలుగు ఫ్లైఓవర్ నిర్మాణం ఒక మైలు రాయి -రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి పెద్ద పీట

## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ -57వ డివిజన్‌లో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం నిర్వహణ





**పెన్ పవర్, గుంటూరు, జులై.24.**

సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు అంటూ ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే నసీర్ కు అన్ని ప్రాంతాల నుంచి బ్రహ్మరథం పడుతున్నారు. గత ఐదేళ్లలో రోడ్లు లేక, నీళ్లు రాక, కాలువలు పూడికలు తీయక అవస్థలు పడిన ప్రజలకు.. కేవలం ఏడాది కాలంలోనే అన్ని మౌలిక వసతులు కల్పించిన ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆహ్వానిస్తున్నారు. సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం గుంటూరులోని 57వ డివిజన్ గడ్డిపాడు, గణేశ్ నగర్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. తొలుత స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఆ ప్రాంతంలో తల్లికి వందనం నిధులు పడిన తల్లిదండ్రులు తమకు కూడా పథకం అందిందని, పిల్లలను సంతోషంగా పాఠశాలలకు పంపిస్తున్నామని ఎమ్మెల్యే నసీర్ కు తెలిపారు. ఏడాది నుంచి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటున్నామని, దీంతో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కాలనీల రూపురేఖలు మారుతున్నాయని ఎమ్మెల్యే నసీర్ చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏ ఒక్కరూ అనారోగ్య కారణంగా ఇబ్బందులు పడకూడదనే మహోన్నత లక్ష్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నామని తెలిపారు. అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో నిరుపేదలకు కడుపు నిండా అన్నం పెడుతున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను పూర్తిగా అధిగమించి ప్రగతికి ముందడుగు వేస్తున్నామని వెల్లడించారు. నందివెలుగు బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, ఇది గుంటూరు-డెల్టా వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల్లో 90 శాతం అమలు చేశామని, మిగిలిన వాటిపైనా సీఎం చంద్రబాబు నాయుడు దృష్టి సారించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజా మాస్టర్,కార్పొరేటర్ రిహానా, క్లస్టర్ ఇంచార్జ్ వేల్చూరి కిరణ్ చట్టూ కనకారావు, పల్లె పోగు రమేష్, వెంకటేశ్వరావు, వాసు కాసింబాబు, రమాదేవి, దాసు మాస్టర్, బెనర్జీ మాస్టర్, చాట్ల విజయబాబు, ఆగ్నేస్, అప్పారావు, కుమార్, నూర్, కోటేశ్వరరావు, శోభన్ బాబు, అంకారావు, పవన్, శివ కృష్ణ,వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు కొనుగోలు ప్రక్రియను పటిష్టంగా చేపట్టాలి

## - జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 24**



జిల్లాలోని పొగాకు కొనుగోలు కేంద్రాల వద్ద నల్లబర్లీ పొగాకు రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ చాంబర్ లో జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ, జిల్లా స్థాయి పొగాకు కొనుగోలు కమిటీ సభ్యులతో సమావేశమై నల్లబర్లీ పొగాకు కొనుగోలు పై సమీక్షించి పలు అంశాలను ఆమోదించడం జరిగినది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, నల్లబర్లీ పొగాకు రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. నల్ల బర్లీ పొగాకు పండించే చిన్న, సన్న కారు రైతులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆగష్టు 10 వ తేదీ వరకు కు రీ షెడ్యూల్ చేయడం జరిగిందని, అందుకనుగుణంగా పొగాకు రైతుల నుండి మార్క్ ఫెడ్ ద్వారా నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. తొలి విడతలో ఒక రైతు వద్ద నుండి 2 మెట్రిక్ టన్నులు గాని లేదా 20 క్వింటాళ్ళు గాని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీచేసిందన్నారు. కొనుగోలు ప్రక్రియ తక్కువ క్వింటాళ్ళు నుండి ఎక్కువ క్వింటాళ్ల కలిగిన రైతునుండి ఆరోహణ క్రమంలో 20 క్వింటాళ్ల కు మించకుండా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రకాశం జిల్లాకు 800 మెట్రిక్ టన్నుల పొగాకు కొనుగోలుకు అనుమతివ్వగా, ఇప్పటివరకు జిల్లాలో 5.64 కోట్ల రూపాయల విలువ గల 677 మెట్రిక్ టన్నుల పొగాకును 245 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. నల్ల బర్లీ పొగాకు రైతులు నష్ట పోకుండా మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎక్కడైనా కొత్త కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అవసరమైతే, ప్రతిపాదనలను పంపినట్లైతే కొత్త కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 20 శాతంకు మించి తేమ శాతం ఉండరాదని, ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్, మండల వ్యవసాయ శాఖ అధికారుల పై ఉందన్నారు. రైతులు పొగాకు బేళ్ళను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన తరువాత తేమ శాతం 20 శాతం కంటే ఎక్కువ ఉందని తిప్పిపంపకుండా, కొనుగోలు కేంద్రాలకు తీసుకు రాకముందే పొగాకు తేమ శాతం 20 శాతం లోపు ఉండేలా రైతుల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ ఉందన్నారు. పొగాకు రైతులకు గ్రేడింగ్ మీద అవగాహన కల్పించాలని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి సూచనలను జారీచేశారు. రైతుల వద్ద కొను పొగాకు నాణ్యతలో, ప్రమాణాల బాధ్యత, బయ్యర్లకు, ప్రాజెక్ట్ మేనేజర్లకు అప్పగించటం జరిగినదని తెలియజేశారు. గోడౌన్ యొక్క నిల్వకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు వచ్చునంత వరకు గోడౌన్ లలో నిల్వవుంచిన పొగాకు యొక్క నాణ్యత, పరిమాణం యొక్క బాధ్యతను గోడౌన్ మేనేజర్ కు, సొసైటీ ఇన్చార్జ్ కి అప్పగించటం జరిగినదని తెలియజేశారు. పొగాకు రైతులకు మేలు చేకూరేలా పొగాకు కొనుగోలు కు రాష్ట్ర ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని తెలిపారు. ఈ సమావేశంలో మార్క్ ఫెడ్ డిఎం హరి క్రిష్ణ, జిల్లా సహకార శాఖాధికారి ఇందిరా దేవి, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెటింగ్, లీగల్ మెట్రాలాజి శాఖ అధికారులు, ఎస్ డబ్ల్యూసి సిడబ్ల్యూసి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహాకవి గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 24**

నరసరావుపేట పట్టణంలోని మహాకవి గుర్రం జాషువా కాంస్య విగ్రహం వద్ద గురువారం 54వ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళ్లు అర్పించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ, సీనియర్ నాయకులు మరియు నరసరావుపేట పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ సల్లగుళ్ల సతీష్ మాదిగ పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ మహాకవి జాషువా తన అద్భుతమైన కవిత్వం ద్వారా అణగారిన వర్గాల భావోద్వేగాలను అక్షరరూపంలో ప్రజలకు చేరవేశారు అని అన్నారు. అంటరానితనానికి, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా ఆయన వినిపించిన స్వరం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోంది అని అన్నారు. ఆయన స్ఫూర్తితో దళిత హక్కుల కోసం మన పోరాటం ఇంకా ముందుకు సాగాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజనాలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాషువా సంకల్పాన్ని స్మరించుకున్నారు.

# వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మురళిధర్ రెడ్డిని ఘనంగా సత్కరించిన కారంపూడి పట్టణ వైసీపీ అధ్యక్షులు బొమ్మిన అల్లయ్య ఇతర వైసీపీ నాయకులు





**పెన్ పవర్ కారంపూడి జూలైవ24**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా సీనియర్ వైసీపీ నాయకులు యనమల. మురళీధర్ రెడ్డి నియామకం పట్ల కారంపూడి పట్టణ వైసీపీ అధ్యక్షులు బొమ్మిన. అల్లయ్య హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా గురువారం గురజాలలో మురళీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల శుభాకాంక్షలు తెలిపి ఆయనను ఘనంగా దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా అల్లయ్య మాట్లాడుతూ మురళీధర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి ఎంతగానో కృషి చేసారని గురజాల నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలలో అయన సమూచిత స్థానం సంపాదించారని అయన అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మురళీధర్ రెడ్డి సేవకుడిగా జగనన్నకు సైనికుడిలా పనిచేసి పల్నాడు ప్రాంతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మురళిధర్ రెడ్డి మంచి గుర్తింపు పొందరని అలాంటి వ్యక్తిని వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం పట్ల పల్నాడు ప్రజల తరపున ముఖ్యమంత్రి జగన్ మొహన్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గురజాల. రామారావు, వైసీపీ నాయకులు కొత్త. కాశీరెడ్డి, చల్లా. కృష్ణ, భాషా తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**కందుకూరు పెన్ పవర్, జూలై 24**

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నిరుపేదలకు ఆరోగ్య విషయంలో అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం నియోజకవర్గంలోని 25 మంది బాధితులకు 11,65,744 రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా అందజేశారు. కందుకూరు నియోజకవర్గం లో అనారోగ్య బాధితులు వాళ్ళ యొక్క ఆసుపత్రి ఖర్చులు గాను ఎంతో ఖర్చు చేసి నిస్సహాయ స్థితిలో ఉండగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బాధితులకు సహాయం చేస్తున్నారని, రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉన్నప్పటికీ పేదల ప్రజల ఆరోగ్య విషయంలో కూటమి ప్రభుత్వం ఎంత మొత్తంలో అయినా ఖర్చు పెట్టటానికైన సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ మా ఆరోగ్య విషయంలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి యువ నాయకులు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వర రావుకి బాధితులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుసారెడ్డి కృష్ణారెడ్డి, ముచ్చు శ్రీనివాసరావు, లింగపాలెం టిడిపి నాయకుడు గొర్రెపాటి మాధవరావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# వరి పంటను సాగు చేసే విధానం పై అవగాహన

## శాస్త్రవేత్త డాక్టర్ కే రమేష్.

## ఏడిఏ బాలాజీ నాయక్.

**పెన్ పవర్, కంభం జూలై 24**

రైతులకు వరి పంటను సాగు చేసే విధానాలపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. గురువారం కంభం మండలంలోని తురిమెళ్ల గ్రామంలో ఆత్మ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి పంటలో డైరెక్టర్ సీడింగ్ వరి విత్తనాలను ఎద పెట్టి వరి పంటను సాగు చేసే విధానంపై శాస్త్రవేత్త డాక్టర్ కె. రమేష్ రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. శాస్త్రవేత్త రమేష్ మాట్లాడుతూ కాలువ చెరువులోకి నీరు సకాలం లో రానప్పుడు, అలాగే ఆలస్యంగా వచ్చినప్పుడు ,నారు అందుబాటులో లేనప్పుడు ఈ పద్ధతి చాలా ఉపయోగకరంగా ఉంటుందని అలాగే నారుని పెంచే కర్చు నాటు వేసే ఖర్చు మొత్తం ఎకరానికి ఏడు నుంచి 10వేల రూపాయల వరకు పెట్టుబడి తగ్గించుకోవచ్చని తెలిపారు. దిగుబడులు కూడా 10 శాతం అధికంగా వస్తాయని ఈ పద్ధతి అందరు రైతులు ఆచరించాలని అవగాహన కల్పించారు. పంట కాలం కూడా కొద్ది నుంచి 15 రోజులు ముందుగా పూర్తవుతుంది. ఇందులో ప్రధాన సమస్య కలుపు మొక్కలు అని వీటి నివారణకు మార్కెట్లో వివిధ రకాల కలుపు మందులు అందుబాటులో ఉన్నాయని ఏ కలుపు మందులు ఏ దశలో వాడాలో వివరంగా రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బాలజి నాయక్ మాట్లాడుతూ నేరుగా ఎద పెట్టే వరి సాగు చేసే రైతులకు సూచనలు సలహాలు ఇస్తూ సబ్సిడీలు కూడా ఇచ్చి ప్రోత్సహిస్తామని తెలిపారు. ఇందులో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్. గ్రామ వ్యవసాయ సహాయకులు ,రైతులు పాల్గొన్నారు.





# బాలికా సదన్ నిర్వహణ లోపంపై ఎమ్మెల్యే ఆగ్రహం

## ఆకస్మికంగా తనిఖీ -పిల్లలు ఏ సమస్య ఉన్న తనను సంప్రదించవచ్చు

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు









**కందుకూరు పెన్ పవర్, జూలై 24**

పట్టణంలోని మార్కండేయ స్వామి గుడి వెనుక వైపు ఉన్న బాలికా సదన్ ను స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సదన్ లో ఉన్న చిన్న చిన్న బాలికలు తమ బట్టలను స్వయంగా ఉతుక్కోవడం, అలాగే పరిసరాలు మురికి చెత్తతో నిండి ఉండడాన్ని చూసి ఇంచార్జ్ వార్డెన్ పై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తనిఖీ సందర్భంగా బాలికలతో మాట్లాడిన ఎమ్మెల్యే మీకు ఏ సమస్య ఉన్నా నాకు తెలియజేయాలని చెప్పారు.పిల్లలకి అందుతున్న వసతులు, భోజన ప్రమాణాలు, పరిశుభ్రత వంటి అంశాలపై వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. బాలిక సదన్ కు సంబంధించిన రికార్డులను ను ఎమ్మెల్యే పరిశీలించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంకోసారి ఇక్కడ ఇలాంటి వాతావరణం పునరావృతం కాకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంత చిన్న వయస్సులో బాలికలే బట్టలు స్వయంగా ఉతుక్కోవటం పై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.వార్డెన్ తో పాటు సంబంధిత సిబ్బందిపై సీరియస్ గా స్పందించిన ఆయన, విధులను సక్రమంగా నిర్వహించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నేడు సిపిఐ కందుకూరు నియోజకవర్గ 4వ మహాసభ

## సభ విజయవంతానికి సిపిఐ శ్రేణులు సమాయత్తం

## మహాసభకు ఏర్పాట్లు పూర్తి -సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు



**కందుకూరు పెన్ పవర్, జూలై 24:**

ఈనెల 25 న కందుకూరు పట్టణంలోని పామూరు రహదారిలో జరగనున్న సిపిఐ నియోజకవర్గ 4 వ మహాసభల విజయవంతానికి సిపిఐ శ్రేణులు సమాయత్తమవుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మహాసభ విజయవంతం కోసం తోరణాలు జండాల ఏర్పాటు జన సమీకరణ తదితర అంశాలపై సిపిఐ నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు సహాయ కార్యదర్శి పి బాలకోటయ్యలు మాట్లాడుతూ నిరంతరం శ్రామికులు కర్షకులు కార్మికులు యువకులు, మహిళలు రైతులు బలహీనవర్గాల సమస్యల పరిష్కారం కోసం అలు పెరగని పోరాటాలు చేసిన ఘన చరిత్ర కందుకూరు నియోజకవర్గం సిపిఐ కి ఉందని అన్నారు. కందుకూరు పట్టణంలో జనార్ధన కాలనీ కేసరగుంట కాలనీ ఉప్పుచెరువు ప్రాంతాల్లో పేదలకు నివేశ స్థలాలు కోసం నిర్వహించిన సిపిఐ ఉద్యమాలు మరువలేనివని అన్నారు. అదేవిధంగా భూ సమస్యల పరిష్కారం కోసం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ చేసిన పోరాటాలు నేటికీ కార్మికులు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. అలాంటి సిపిఐ నియోజకవర్గ 4 వ మహాసభలు పట్టణంలోని పామూరు రహదారిలో గల లక్ష్మీ శ్రీనివాస కళ్యాణ మండపంలో ఈ నెల 25 ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా కందుకూరు సిపిఐ కార్యాలయం నుండి కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీ జరగనున్నదని తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామా అంకయ్య సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాల కొండయ్య ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. పేదల పక్షాన ఎల్లవేళలా ఉద్యమించే సిపిఐ మహాసభలకు బలహీన వర్గాల ప్రజలు కార్మికులు కర్షకులు, రైతులు యువకులు, విద్యార్థులు మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ నాయకులు ఆనందమోహన్, కే మురళీ కృష్ణ, బాల బ్రహ్మచారి, రాము, ఆదినారాయణ, ఉప్పుటూరు మాధవరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సుపరిపాలన చంద్రబాబుకే సాధ్యం

## ప్రగతి ప్రదాత ముఖ్యమంత్రి చంద్రబాబు

## 13 లక్షల రూపాయలతో సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి







**కందుకూరు పెన్ పవర్, జూలై 24:**

రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించగల ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలో 6వ వార్డు మక్కా మసీదు వద్ద జరిగిన సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రగతి ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాది లోనే చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు.వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అందకపోతే వాటిగల కారణాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా అర్హులు ఉండి పథకాలు అందరితో వారి వివరాలను సేకరించాలని అధికారులు ఆదేశించారు.వార్డులో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చినట్టయితే అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.పట్టణంలోని మక్కా మసీదు వద్ద 15వ ఆర్థిక సంఘం నిధులతో నూతనంగా నిర్మిస్తున్న 13 లక్షల రూపాయల సి.సి డ్రైన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.పట్టణంలో రోడ్ల వెడల్పు డివైడర్ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పట్టణాన్ని అత్యంత సుందరీకరణంగా తయారు చేయటానికి కృషి చేస్తానని తెలిపారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గతంలో స్కూలుకు వెళుతున్నప్పుడు దొరికిన బంగారాన్ని పోలీస్ స్టేషన్ లో అప్పజెప్పి బాధితులకు అందేలా సహాయం చేసిన 6వ వార్డుకు చెందిన విద్యార్థి సోహెల్ ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డి ఈ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ వార్డు నాయకులు షేక్ మున్నా, షేక్ ఫిరోజ్, సయ్యద్ అహ్మద్ బాషా, నసీర్, సలాం, దావూద్ అస్మత్, షేక్ మియా, రాజు, దావూద్ పార్టీ నాయకులు కంద్రా మాల్యాద్రి, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, ముచ్చు శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రూబీ, ఖాదర్ బాషా జియావుద్దీన్ నజీర్, కరిముల్లా, రావూరి రామకోటయ్య, గడ్డం మాలకొండయ్య, ముచ్చు వేణు, చుండూరి శ్రీను, మేడా మల్లికార్జున, అత్తంటి శ్రీహరి నాయుడు, కల్లూరి శైలజ, ఏస్తేరమ్మ, కంసాని మయూరి ద్రాక్షాయని, రసూల్ బి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు,నోటు పుస్తకములు, వాటర్ బాటిల్స్ పంపిణీ





**కందుకూరు పెన్ పవర్, జూలై 24**

చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం అనే నినాదంతో మేక్ ఏ చేంజ్ సొసైటీ కందుకూరు వారి సహకారంతో వెంకటాద్రిపాలెం (హెచ్ పి) ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు భోజనం ప్లేట్లు,నోటు పుస్తకములు, పెన్సిల్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మేక్ ఏ చేంజ్ సొసైటీ ద్వారా ఎన్నో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారికి అవసరమైన విద్యాసామాగ్రిని వారి సంస్థ ద్వారా అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నారని,ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, విద్యా సామాగ్రిని అందజేయటం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మేక్ ఏ చేంజ్ సొసైటీ సభ్యులు సేవారత్న రవ్వా శ్రీనివాసులు, చిన్ని వెంకట సాయి పూర్ణ తేజ, కోట వెంకటేశ్వర్లు, గుర్రం అల్లూరయ్య, పాఠశాల ఉపాధ్యాయులు కె.పద్మజ, ఎమ్.శేషమ్మ, సి ఆర్ పి ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత మేనిఫెస్టోతో అధికారంలోకి కూటమి ప్రభుత్వం

## :రాబోయే ఎన్నికల్లో జగనే ముఖ్యమంత్రి

**ఉలవపాడు పెన్ పవర్, జూలై 24**

మోసపూరిత మేనిఫెస్టో తో ప్రజలను మభ్యపెట్టి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని వైసిపి నాయకులు విమర్శించారు. గురువారం ఉలవపాడు గ్రామంలోని 2వ వార్డు హైస్కూల్ సంఘం పరిధిలో బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం మండల వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కాబోయే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు , పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెలిచర్ల ధనకోటి, రాష్ట్ర యువజన జాయింట్ సెక్రెటరీ తోట మల్లికార్జునరావు, నియోజవర్గ యూత్ అధ్యక్షుడు మద్దసాని నవీన్, నియోజవర్గ ఎంప్లాయిస్ పెన్షనర్స్ విభాగం అధ్యక్షులు మర్లపాటి ఆదాం, మాజీ జడ్పిటిసి కోటు కోటిలింగం, వేమూరి వెంకన్న, దాసరి తిరుపాలు, జంపని అనురాధ, చేజర్ల వెంకట్రామిరెడ్డి, అమ్మనబ్రోలు శ్రీనివాస్, ఎర్రజొన్న మాధవరావు, మానం సుబ్బారావు, సయ్యద్ దస్తగిరి, రావినూతల వీరేంద్ర, కామంచి రవి, కాకి ఇమాన్యులు, పుణ్య పల్లి మాలకొండయ్య , సయ్యద్ సాహుల్, మదన్ మోహన్, ఏడుకొండలు, సోషల్ మీడియా సుల్తాన్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# చౌడేశ్వరిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**చీరాల,పెన్ పవర్,జులై 24**

చీరాల మండలం జాండ్రపేటలో చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు

## వ్యవసాయ అనుబంధ రంగాలలో 8.8 శాతం వార్షిక వృద్ధి రేటు సాదించడంలో

# ఆంధ్రప్రదేశ్ ది ప్రధమ స్థానం - రాష్ట్ర గవర్నర్

**అత్కూరు స్వర్ణ భారత్ ట్రస్టులో ఘనంగా ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ 57వ స్నాతకోత్సవ కార్యక్రమం**

**విద్యార్థులకు డిగ్రీలు, అవార్డులు అందించిన రాష్ట్ర గవర్నరు, విశ్వవిద్యాలయ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్...**



**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 24**

ఆంధ్రప్రదేశ్ 2024-25వ సంవత్సరంలో వ్యవసాయ అనుబంధ రంగాలలో 8.8 శాతం వార్షిక వృద్ధి రేటు సాదించడంలో ప్రధమ స్థానంలో వుందని రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణ భారత్ ట్రస్టు ప్రజా మందిరంలో గురువారం గుంటూరు జిల్లా, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ 57వ స్నాతకోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నరు, విశ్వవిద్యాలయ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహించి డిగ్రీలు పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలు అందించారు. ఈ కార్యక్రమానికి పంజాబ్ రాష్ట్ర ఎన్ఆర్ఐ కమిషన్ సభ్యుడు, పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఏ వేణు ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి స్నాతకోపన్యాసం చేశారు. కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి అనుమతితో ఉపకులపతి డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మీ దేవి స్నాతకోత్సవ ప్రొసీడింగ్స్ ను ప్రారంభించారు. ఈ క్రమంలో ఆమె విశ్వవిద్యాలయం ఏర్పాటు, పుట్టుపూర్వోత్తరాలు, అందిస్తున్న కోర్సులు, సాధించిన విజయాలు వివరించారు. స్నాతకోత్సవంలో 46 మందికి డాక్టరేట్ లు, 196 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు, 1,420 మంది గ్రాడ్యుయేట్లకు వివిధ పతకాలు మెరిట్ సర్టిఫికెట్లు అందించి అభినందించారు. అదేవిధంగా వ్యవసాయ శాస్త్రంలో అత్యుత్తమ పరిశోధనలకు గాను డాక్టర్ ఎం.వి. రెడ్డి జాతీయ అవార్డు%--%2024ను డాక్టర్ ప్రశాంత కె. దాష్, ఎ.డి.జి.-కమర్షియల్ క్రాప్స్ , ఐ సి ఏ ఆర్, న్యూఢిల్లీ, వి. రామచంద్రరావు జాతీయ పురస్కారం-2024 ను డాక్టర్ పి.వి.సత్యనారాయణ, పరిశోధన సంచాలకులు, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారికి ప్రధానం చేసారు. ఇదే క్రమంలో పలువురు ప్రొఫెసర్లు, సైంటిస్టులకు మెరిటోరియస్ టీచర్ అవార్డ్స్, మెరిటోరియస్ రీసెర్చ్ సైంటిస్ట్ అవార్డ్స్, మెరిటోరియస్ ఎక్స్టెన్షన్ సైంటిస్ట్ అవార్డ్స్, యంగ్ సైంటిస్ట్ అవార్డ్స్ అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నరు మాట్లాడుతూ 2050 నాటికి దేశ జనాభా 1.6 బిలియన్లు పెరిగే అవకాశం ఉంటుండగా దీని ప్రభావం వలన ఆహార ఉత్పత్తి డిమాండ్ 400 మిలియన్ టన్నులకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ డిమాండ్‌ను తీర్చడానికి ఇంకా ఎక్కువ మొత్తంలో ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయాల్సిన అవసరం వుందన్నారు. 2024లో వ్యవసాయ రంగం దేశ జిడిపికి సుమారు 16 శాతం వరకు దోహదపడిందని, ఈ రంగం దేశ జనాభాలో దాదాపు 46.1 శాతం మందికి జీవనోపాధిని కూడా కల్పిస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక సర్వే 2025 ప్రకారము, ఈ రంగం 2025వ సంవత్సరంలో దాదాపు 3.8 శాతం వృద్ధి రేటును సాదించిందని, అయితే, కనీస అవసరాలైన ఆహారం, దాణా పశుగ్రాసం డిమాండ్‌ను తీర్చడానికి మాత్రమే కాకుండా, పేదరిక నిర్మూలనకు, దేశం మొత్తం ఆర్థిక వృద్ధికి మద్దతు ఇవ్వడానికి, దేశ జిడిపిలో 8-9 శాతం వృద్ధిని కొనసాగించడానికి సంవత్సరానికి 4 శాతం వ్యవసాయ వృద్ధి రేటు అవసరం అన్నారు. ఆంధ్రప్రదేశ్ 2024-25వ సంవత్సరంలో వ్యవసాయ అనుబంధ రంగాలలో 8.8 శాతం వార్షిక వృద్ధి రేటు సాదించడంలో ప్రధమ స్థానంలో వుందని తెలిపారు. ఈ సందర్భంగా, రాష్ట్ర వార్షిక వ్యవసాయ వృద్ధి రేటులో ఇంత గొప్ప పురోగతికి కారణమైన వారందరికి అభినందనలు తెలియజేశారు. ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తి చేస్తున్నప్పుడు, పోషకాహార భద్రతను కూడా జాగ్రత్తగా చూసుకోవడం అవసరం ఉందని, దీనికనుగుణంగా, భారతదేశం తృణధాన్యాలు, చిరు ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించిందని చెప్పవచ్చున్నారు. అంతేకాకుండా, పోషకాహారలోప సమస్యలను నివారించడానికి పప్పుధాన్యాల ఉత్పత్తిపై ఎక్కువ దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని రైతాంగానికి 60 సంవత్సరాల నిబద్ధతతో కూడిన సేవలను అందిస్తోందని, అసాధారణ వ్యవసాయ ప్రతిభను పెంపొందించడంలో సుదీర్ఘమైన, విశిష్టమైన చరిత్రను కలిగి ఉందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు జాతీయంగా అత్యధిక సంఖ్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్‌లను పొందడం, ఐ.సి.ఎ.ఆర్ వారి ఎ.ఐ.ఇ.ఇ.ఎ. పరీక్షలలో విజయం సాధించడం ద్వారా విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో ఎంతో గర్వంగా ఉందన్నారు. విశ్వవిద్యాలయ నిరంతర కృషి ఫలితంగా 2023-24లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో 25 మెరుగైన పంట రకాలను విడుదల చేయడం జరిగిందని, దీని ద్వార విశ్వవిద్యాలయం రైతులకు ఆదాయం పెంపొందించే దిశలో ముఖ్యంగా వరిలో నాణ్యమైన దిగుబడులను సాదించినదని అనటంలో సందేహం లేదన్నారు. విశ్వవిద్యాలయం వివిధ పంటలలో 10,215 క్వింటాళ్ల బ్రీడర్ విత్తనాలు, 17,240 క్వింటాళ్ల ఫౌండేషన్ ధృవీకరణ విత్తనాలను ఉత్పత్తి చేయడమే కాకుండా, వాటిని బహుళ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, రైతులకు విత్తనాన్ని పంపిణీ చేయడంలో ఎంతగానో కృషి చేసిందని అభినందించారు. అదేవిధంగా విశ్వవిద్యాలయ కృషి విజ్ఞాన కేంద్రాలు, ఏరువాక కేంద్రాలు, క్షేత్ర పరిశీలనలు, రోగనిర్ధారణ సర్వేల ద్వారా అధిక ఉత్పాదకతను, ఆహార భద్రతను సాధించడానికి వ్యవసాయంలో సాంకేతిక సాధికారత అత్యంత ప్రాముఖ్యతను విస్తరణ కార్యకలాపాల ద్వార చాటి చెబుతున్నాయని, విజ్ఞానాన్ని ఆచరణలోనికి తీసుకురావడంలో విశ్వవిద్యాలయం ముందంజలో ఉందని పేర్కొన్నారు. భారత హరిత విప్లవ పితామహుడు, భారతరత్న డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ చెప్పినట్లుగా, వ్యవసాయం తప్పు దారి పడితే, మరేదీ సరైన దారిలో వెళ్ళే అవకాశం ఉండదని



పేర్కొంటూ, దీనికి అనుగుణంగా రసాయనాదారిత వ్యవసాయ దుష్ప్రభావాలను గ్రహించి, నేటి వ్యవసాయం అధిక దిగుబడి, ఒత్తిళ్లను తట్టుకునే జన్యుపరంగా రూపొందించిన పంటలు, భిన్న వాతావరణాన్ని తట్టుకునే సాంకేతికతలు, పర్యావరణనుకూల సాంకేతికతల వైపు కదులుతోందని అన్నారు. భారతదేశ వ్యవసాయ నిజమైన బలం చిన్న రైతులలోనే ఉందన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలను నొక్కి చెబుతూ, ఉత్పత్తి ధరల ముందస్తు అంచనాలకు సంబంధించిన మార్కెట్ ఇంటెలిజెన్స్‌పై ప్రయత్నాలను ముమ్మరం చేయాలని, తద్వారా రైతులు మార్కెట్ డిమాండ్ ను బట్టి సరైన పంటలను ఎంపిక చేసుకొని సాగుచేసి మెరుగైన ధరలను పొందగలమన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కొత్త ప్రపంచంలోకి అడుగుపెడుతున్నప్పుడు, మీ విద్య కేవలం ప్రారంభం మాత్రమే అని గుర్తుంచుకోవాలని, సవాళ్లను స్వీకరించడం, సరిహద్దులను దాటడం, నేర్చుకోవడం ఎప్పుడూ ఆపవద్దని ప్రోత్సహించారు. స్నాతకోత్సవంలో సర్టిఫికెట్లు అందుకున్న డాక్టరేట్ లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, గ్రాడ్యుయేట్లు, అదేవిధంగా వివిధ పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లు పొందిన వారందరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ముఖ్య అతిథి పంజాబ్ రాష్ట్ర ఎన్ఆర్ఐ కమిషన్ సభ్యుడు, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఏ వేణు ప్రసాద్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీలు పొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, బాపట్ల వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థిగా తను అభ్యసించిన విద్య ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి, అత్యున్నత సామాజిక సేవకు ఎంతగానో దోహద పడిందన్నారు. ఇంతటి ఉన్నతమైన విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించడం, ఎంతో విజ్ఞానాన్ని సముపార్జించడం విద్యార్థుల అదృష్టంగా ఆయన అభివర్ణించారు. విశ్వవిద్యాలయం దేశంలోనే ఉన్నతమైన ఐఐటీలతో పోటీపడి వాటికి దీటుగా సత్ఫలితాలు ఇస్తుందని అన్నారు. విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాలను ఎన్నుకొని ఆయా రంగాలలో ఉన్నత ప్రతిభను చాటి చెప్పేలా కృషి చేయవలసిందిగా దిశా నిర్దేశం చేశారు. ఈ విశ్వవిద్యాలయంలో అభ్యసించిన విద్య ద్వారా తను ఎంతో మానసిక ధైర్యాన్ని, విజ్ఞానాన్ని, నైపుణ్యాలను పొందగలిగానని అన్నారు. భారత దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నపూర్ణగా నిలిచి ఎన్నో కోట్ల మంది ఆకలిని తీర్చడాన్ని గర్వించదగిన అంశమన్నారు. ఈ ప్రయాణంలో ఆహార ఉత్పత్తి గణనీయంగా పెంచడంలో విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషించిందని పేర్కొంటూ, నేడు భారతదేశ వ్యవసాయంలో ఉత్పత్తి స్తబ్దత, పెరుగుతున్న సాగు ఖర్చులు, తరుగుతున్న నికర ఆదాయము, మారుతున్న వాతావరణ పరిస్థితులు, నిస్సారమైన భూములు వంటి అనేక సమస్యలు గమనిస్తున్నామని, ఈ సమస్యలను గమనించి సుస్థిరత సాధించడానికి సాగులో వైవిధ్యత ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం సేంద్రియ వ్యవసాయం వనరుల సంరక్షించే సాంకేతికతను ఆచరించడం బలోపేతం చేయడం వంటి అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు విశిష్టమైన వ్యక్తిత్వాన్ని అలవర్చుకొని నైపుణ్యాన్ని మెరుగుపరుచుకొని తమ రంగాలలో అత్యున్నత ప్రతిభ కనబరుస్తూ సర్వతో ముఖావృద్ధి సాధించాలని సూచించారు. తొలుత కార్యక్రమానికి లేడీ గవర్నర్ సమీరా అబ్దుల్ నజీర్ తో కలిసి విచ్చేసిన రాష్ట్ర గవర్నరు, విశ్వవిద్యాలయ కులపతికి వ్యవసాయ శాఖ కమిషనరు ఎస్ డిల్లీరావు, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, ఉప కులపతి డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మీ దేవి, కైకలూరు నియోజకవర్గ











శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు ఘన స్వాగతం పలికారు. స్వర్ణ భారత్ ట్రస్టు ప్రజా మందిరం వెలుపల పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన ప్రజా మందిరంలో బోర్డు సభ్యులు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులతో గ్రూప్ ఫోటో దిగారు. తదుపరి ఆయనను ప్రత్యేక పోలీసు బ్యాండ్ మేళంతో వేదిక వద్దకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నరు కార్యదర్శి డాక్టర్ ఎం హరి జవహర్ లాల్, గవర్నర్ ఎడిసి మేజర్ అమన్ దీప్ సింగ్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి రామచంద్రరావు, ఇతర ప్రొఫెసర్లు, గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, కార్యక్రమ నోడల్ అధికారి షేక్ షాహిద్ బాబు, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు

**భారీ వర్షాల కారణంగా కానూరు ప్రధాన రహదారి నీటమునగడంతో యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభమయ్యాయి**

**వర్షాన్ని సైతం లెక్కచేయకుండా స్థానిక శాసనసభ్యులు బోడే ప్రసాద్ దగ్గరుండి పనులను పర్యవేక్షించారు**

**ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు**

**రోడ్డు మరమ్మతులు జరుగుతుండడంతో పోలీసులు దగ్గర నుండి వాహనాలను వేరే మార్గంలో మళ్లిస్తున్నారు**




స్టాఫ్ రిపోర్టర్ (పెన్ పవర్) జులై 24:

ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ....గత ఏడాది వచ్చిన వరదల కారణంగా డ్యామేజ్ అయిన రోడ్డు రాత్రికి రాత్రి మరమ్మతులు చేశాం మరల రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా కానూరు లోని మరికొన్ని రోడ్లు నీట మునగడంతో మరమ్మతులు చేపట్టాం. రోడ్డు ఇరువైపులా ఉన్న డ్రైనేజీలు ఆక్రమణకు గురికావడంతో నీరు పారుదల లేక రోడ్డుపై నిలిచిపోతుంది. గత రాత్రి రోడ్డుపై ఆక్రమణలను తొలగించాం కానూరు పరిధిలో అత్యధికంగా కాలేజీలు ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందులు పడకూడదని వెంటనే పనులు మొదలుపెట్టాము.కష్టం ఎక్కడుంటే బోడే ప్రసాద్ అక్కడ ఉంటాడు. రాత్రి - పగలు అనే తేడా బోడె ప్రసాద్ దగ్గర ఉండదు. ప్రజలు ఇబ్బందులలో ఉన్నారంటే బోడె ప్రసాద్ ఆక్కడ ఉంటాడు. పనీ పాట లేనివాళ్లు ఎప్పుడు విమర్శిస్తూనే ఉంటారు. విమర్శించడమే పనిగా పెట్టుకున్న వాళ్లు గత ఐదు సంవత్సరాలు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. రాత్రికి రాత్రి అభివృద్ధి అనేది జరగదు రాబోయే నాలుగు సంవత్సరాలు తాడిగడప మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నిలుపుతాం. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్లలో సుద్దాల అశోక్ తేజం

**పెన్ పవర్ బ్యూరో**
**బాపట్ల జులై 24:**



ప్రముఖ కవి,రచయిత, సాహితీవేత్త,జాతీయ అవార్డు గ్రహీత, సినిమా పాటల రచయిత, శ్రీశ్రీ,వేటూరి తరువాత జాతీయ స్థాయిలో ఉత్తమ గేయ రచయిత గా నిలిచిన కవి,ఠాగూర్ సినిమాలో నేను సైతం అంటూ ఉత్తమ బాణీలు అందించిన గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ నేడు చీరాలలోనీ ఓ ప్రైవేటు సాహిత్య సమావేశానికి హాజరవుతూ బాపట్లకు విచ్చేశారు.ఈ క్రమంలో సుద్దాల అశోక్ తేజను బాపట్లలోని ఓ ప్రైవేటు హోటల్లో జాతీయ చేనేత నాయకులు డాక్టర్ మాచర్ల మోహన్ రావు, రాష్ట్ర చేనేత జన సమాఖ్య ప్రతినిధి గుంటూరు మల్లికార్జున్, సీనియర్ జర్నలిస్టు ఎన్. నాగార్జున రెడ్డి,దిశ తెలుగు దిన పత్రిక బాపట్ల ఇంచార్జి బడుగు విజయ భరత్, ఓరుగంటి రెడ్డి రిజర్వేషన్ పోరాట సమితి ప్రతినిధి మేడి బోయిన వెంకటరెడ్డి, సామాజిక కార్యకర్త మారంరెడ్డి కొండలరావు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

# పేదరిక నిర్మూలనకు వ్యాపార సంస్థలు ముందుకు రావాలి -ఎమ్మెల్యే గళ్ళా మాధవి





**పెన్ పవర్, గుంటూరు, జులై.24**

సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికం లేని సమాజాన్ని రూపొందించాలన్నదే పీ4 కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని దీని కోసం వ్యాపారవేత్తలు, వివిధ రంగాల్లో ఉన్న ప్రముఖులు ముందుకు రావాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి తన క్యాంపు కార్యాలయంలో నగరంలో ఉన్న బిల్డర్స్, ఇంజినీర్స్, కళాశాల యజమానులు, పలు రంగాల వ్యాపారవేత్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ... ఆంధ్రప్రదేశ్ లో ఉన్న పేదల జీవన ప్రమాణాలు పెంచాలనే సదుద్దేశ్యం దేశంలో ఎక్కడ లేని విధముగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీ4 అనే కార్యక్రమం చేపట్టారని, దీనికి సమాజంలో ఉన్న ధనవంతులు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం, ప్రైవేటు తో పాటు ప్రజలు భాగస్వాములై పేదరిక నిర్మూలన కోసం పనిచేయాల్సి ఉంటుందని, సంపదలో ఉన్నత స్థితిలో ఉన్న వారిలో 10% మంది... అట్టడుగున ఉన్న వారిలో 20% మంది పేదలను దత్తత తీసుకోవాల్సి ఉంటుంది. దీని ద్వారా ఆర్థిక అసమానతలు రూపుమాపొచ్చని ప్రభుత్వం భావిస్తోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఇప్పటికే గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో 20వేల బంగారు కుటుంబాలను గుర్తించామని, ఈ కుటుంబాలను మార్గదర్శులుగా ఆదుకోవటానికి ముందుకు రావాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరినట్లు, పలు కుటుంబాలకు మార్గదర్శులుగా మారటానికి తాము సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. ఈ సమావేశంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర, యాగంటి దుర్గా రావు, గుమ్మడి హరిబాబు, అంకారావు, నాగ వంశీ, డి.యస్.ఆర్, మాస్టర్ మైండ్స్ మోహన్, సరిపూడి అనిల్, పెరుమాళ్ళు మలినేని ఇంజనీరింగ్ కాలేజీ ప్రతినిధులు, బంగారూ బాబు, బొమ్మిదాల రామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

### మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీనివాసరావు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 24**

మండల విద్యాశాఖ అధికారి ఏశ్రీనివాసరావు వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం గురించి ప్రతి ఒక్క పౌరుడు, అదేవిధంగా ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని చిలకలూరిపేట మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు గురువారం కన్జ్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం వారు రూపొందించిన పోస్టర్లను కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం ఎంతో పటిష్టమైనదని అన్నారు వినియోగదారుడు తను నష్టపోయినప్పుడు చాలా తక్కువ ఖర్చుతో వినియోగదారుల కోర్టు ద్వారా నష్టపరిహారం మరియు, మానసికమైన వ్యధకు కూడా పరిహారం పొందవచ్చునని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు స్ట్రీట్ ఫుడ్ తినడం ఆరోగ్యానికి హానికరమని అన్నారు. కల్తీ ఆహారం గురించి, తూకాలలో వ్యత్యాసాలు, తదితర అంశాలపై ఫోరం సభ్యులు అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు. ఉన్నతాధికారులను సంప్రదించి విద్యార్థులకు ఈ చట్టం గురించి అవగాహన తరగతులు వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం వంటి సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో సభ్యులు కేబి రోడ్ లోగల పెట్రోల్ బంకు వద్ద ప్రజలకు వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 రత్నకళ, కన్జ్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్, సిఆర్పిఎఫ్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి రవి, నాయక్, కోశాధికారి బేబీ విక్రమ్, కార్యదర్శి గాలయ్య, సహాయ కార్యదర్శి పొన్నం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం జాషువాకు బిజెపి నాయకులు ఘన నివాళి

### చెరుకూరు తిరుపతిరావు

**పెన్ పవర్, గుంటూరు, జులై 24**

గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా గుంటూరు నగరంపాలెంలోనీ గుర్రం జాషువా విగ్రహానికి గుంటూరు జిల్లా బిజెపి అధ్యక్షుడు చెరుకూరు తిరుపతిరావు ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. తిరుపతిరావు మాట్లాడుతూ గుర్రం జాషువా కవిత్వం ద్వారా సమాజంలో ఉన్నటువంటి మూఢాచారాలను ప్రశ్నించారు. వారి కవిత్వం భారతదేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోతున్నదని జాషువా గొప్ప సమాజ సేవకుడని కొనియాడారు. గుంటూరు జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ దారా అంబేద్కర్ మాట్లాడుతూ జాషువా రచించిన గబ్బిలం, ఫిరదౌసి, రచనల ద్వారా సమాజంలో ఉన్న అంటరానితనాన్ని జాషువా ప్రశ్నించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, తోట శ్రీనివాసరావు, దేసు సత్యనారాయణ, వై.వి. సుబ్బారావు, కుమార్ గౌడ్, బిజెపి నాయకులు బూసి స్టాలిన్ బాబు, రాజేష్, నారాయణ రెడ్డి, వీరమణి మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఖాళీ స్థలాల యజమానులకు స్థలాలు శుభ్రం చేసుకోవాలని నోటీసులు కమిషనర్ పులి శ్రీనివాసులు





**పెన్ పవర్, గుంటూరు, జులై 24**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రధానంగా శివారు ప్రాంతాల్లో అవుట్ ఫాల్ డ్రైన్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, అంతర్గత డ్రైన్ లు మేజర్ డ్రైన్లలో కలిసే ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మెష్ ల వద్ద నిలిచే వ్యర్థాలను తొలగించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ గోరంట్ల, రెడ్డిపాలెం, సరస్వతి నగర్, జయంతి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్ల వారీగా తమ పరిధిలో డ్రైన్ల శుభ్రంపై దృష్టి సారించాలన్నారు. ప్రజారోగ్య కార్మికులు తప్పనిసరిగా మధ్యాహ్నం సమయంలో అంతర్గత డ్రైన్ల శుభ్రం చేయాలని ఆదేశించారు. అలాగే వార్డ్ ల వారీగా ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి, స్థలాలు శుభ్రం చేసుకోవాలని నోటీసులు ఇవ్వాలన్నారు. స్పందించని వారి స్థలాల్లో జివిఎంసి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులను ఆదేశించారు. అలాగే ప్రజల నుండి అందే ఫిర్యాదులను ప్రాధాన్యతగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయం పరిధిలో స్థానిక సమస్యల పరిష్కారంకు కార్యదర్శులు భాధ్యతగా ఉండాలన్నారు. పర్యటనలో ఎస్ఎస్ ఐజాక్, టిపిఎస్ లక్ష్మణస్వామి, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహాకవి గుర్రం జాషువా 55వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 24:**

చిలకలూరిపేట : చందమామ పత్రికకు సహాయ సంపాదకులుగా పనిచేయడం వలన బాలసాహిత్యంపై మక్కువ ఏర్పడిందని, బాల్యం నుండే కథలు రాసే అలవాటు వుండేదని ఈ ఏడాది బాల సాహిత్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా. గంగిశెట్టి శివకుమార్ అన్నారు. స్థానిక జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో మహాకవి జాషువ 55వ వర్ధంతి సందర్భంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంపై జాషువ విసిరిన కవిత్వం దళిత జాతిని జాగృతం చేసి అగ్రపీఠంపై నిలబెటిందన్నారు..సామాజిక సత్యాలను కవిత్వంలో మేళవించి, సమాజోద్ధరణకు పూనుకున్న నవయుగ కవి చక్రవర్తి జాషువ అని శివకుమార్ అన్నారు. ఇందులో భాగంగా తనకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు తెచ్చిపెట్టిన "కబుర్ల దేవత" పుస్తకంలోని విశేషాలను వివరించారు.. మరో వక్త విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు అజయ్ బాబు మాట్లాడుతూ దళితుల ఆక్రందనలు, ఆకలి కేకలు కవిత్వీకరించి, అనాథలను,, అభాగ్యులను కవితా వస్తువులుగా ఎన్నుకుని ఎక్కుపెట్టిన సమాజాన్ని వెక్కిరించి, ధిక్కరించిన కవిదిగ్గజం జాషువ అన్నారు. తొలుత పట్టణ ప్రముఖులు తోట రామచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జాషువ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గంగిశెట్టి శివకుమార్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, మెడల్స్ అందజేశారు. రిటైర్డ్ ఎక్సైజ్ సి. ఐ గోరంట్ల నారాయణ జాషువ పద్యాలు పాడి వినిపించారు. కార్యక్రమానికి సాహితీ విమర్శకులు డా.పీవీ సుబ్బారావు అధ్యక్షత వహించగా గార్డ్స్ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, సలహాదారులు దాసరి చిట్టిబాబు, దార్ల బుజ్జిబాబు, చుక్కా విన్సెంట్ పాల్, దారా కొండయ్య, బొప్పుడి వెంకటేశ్వర్లు, తంగళ్ళ సుధాకర హరిప్రసాద్, జనక్రాంతి గౌస్ తదితరులున్నారు.

# జిల్లా రేషన్ షాపుల తనిఖీకి ఆదేశాలు

### - జిల్లా జాయింట్ కలెక్టర్ -డా. బి.ఆర్. అంబేద్కర్ పబ్లిక్ గ్రీవెన్స్ హాల్

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 24**

పల్నాడు జిల్లా వ్యాప్తంగా రేషన్ పంపిణీ పద్ధతిలో పారదర్శకత కొరత, రేషన్ డీలర్ల వ్యవహార శైలి, మరియు (ఎల్ పి సి) డెలివరీ వ్యవస్థలో ఉన్న లోపాలపై పౌరుల నుండి వచ్చిన ఫిర్యాదులపై స్పందనగా, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో గురువారం పౌర సరఫరాల డిప్యూటీ తహసిల్దార్లు, రేషన్ డీలర్లు మరియు (ఎల్ పి సి) డిస్ట్రిబ్యూటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, (ఐ వి ఆర్ ఎస్) కాల్స్ ద్వారా భారీ సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని, రేషన్ డీలర్లు కార్డుదారులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు, సరైన మాదిరిగా రేషన్ ఇవ్వడంలేదని తెలిపారు. ముఖ్యంగా దీపం-2 లబ్దిదారుల వద్ద గ్యాస్ డెలివరీ సమయంలో అధిక రేట్లు వసూలు చేస్తుండటం, బిల్లులో చూపిన రేటుకన్నా ఎక్కువగా వసూలు చేయడం, వారితో దురుసుగా ప్రవర్తించడం వంటి అంశాలు విచారనీయమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి రేషన్ షాపును డిప్యూటీ తహసిల్దార్లు ప్రత్యేకంగా తనిఖీ చేసి, ఆయా షాపుల పరిధిలోని కార్డుదారుల అభిప్రాయాలు స్వయంగా తెలుసుకోవాలని, తప్పులుంటే తక్షణమే చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇదే విధంగా (ఎల్ పి సి) డిస్ట్రిబ్యూటర్లు, వారి డెలివరీ బాయ్స్ ద్వారా అధికంగా వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని, లేకపోతే బి-ఫారం లైసెన్సు రద్దు చేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా పౌర సరఫరాల అధికారి, మరియు సంబంధిత అధికారులూ పాల్గొన్నారు.




## బోరింగ్ పంపుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 24**

నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు. పట్టణంలో గురువారం నాడు ఐదు బోరింగ్ పంపుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చిలకలూరిపేటకు చెందిన అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:** పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి అందుబాటును మెరుగుపరచడమే మా ముఖ్యలక్ష్యం అని అన్నారు. అభివృద్ధికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి చేపట్టిన ఈ బోరింగ్ పంపుల నిర్మాణానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. నరసరావుపేటలో స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం సమీపంలో ఒక బోరింగ్ పంపు, చంద్రబాబు నాయుడు కాలనీలో రెండు పంపులు, ఎస్ఆర్కేటీ కాలనీలో రెండు బోరింగ్ పంపుల నిర్మాణానికి శంకుస్థాపనలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ ఈసీ మెంబర్ ముత్తినేని వెంకటేశ్వర్లు, పలువురు ప్రాంతీయ నాయకులు, పౌర ప్రతినిధులు, స్థానిక నివాసితులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరిహర వీరమళ్ళు చరిత్ర సృష్టిస్తుంది -ఆళ్ళ హరి





**పెన్ పవర్, గుంటూరు, జులై 24**

హరిహర వీరమళ్ళు సినిమా విజయవంతం కావాలంటూ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలుచేసిన జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి , కూటమి నేతలు పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమళ్ళు సినిమా చరిత్ర సృష్టిస్తుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. పవన్ కళ్యాణ్ గత చిత్రాలు ఒక ఎత్తు ఈ సినిమా ఒక ఎత్తు అంటూ అయన వ్యాఖ్యానించారు. హరిహర వీరమళ్ళు సినిమా విజయవంతం కావాలంటూ శ్రీనివాసరావుతోటలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి పవన్ కుమార్ పవన్ కళ్యాణ్ గోత్ర నామాలతో స్వామి వారికీ అర్చన చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయిన తరువాత వస్తున్న మొదటి సినిమా కావటంతో ప్రజల్లో భారీ అంచనాలు ఉన్నాయన్నారు. దీనికి తోడు పవన్ కళ్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా కావటంతో సినిమా కోసం అభిమానుల ఎంతో ఉత్సాహంతో ఎదురు చూస్తున్నారన్నారు. యువ దర్శకులు క్రిష్, జ్యోతి కృష్ణలు చారిత్రత్మాకమైన కథనంతో రూపొందిన ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ నట విశ్వరూపం ప్రేక్షకుల్ని మంత్ర ముగ్ధుల్ని చేస్తుందన్నారు. ప్రీమియర్ షో నుంచే బాణాసంచా కాల్చుతూ , కేక్ కట్ చేస్తూ అభిమానుల సంబరాలు అంబరాన్ని తాకనున్నాయని ఆళ్ళ హరి అన్నారు. పూజాది కార్యక్రమాల్లో ఆలయ కమిటీ కార్యదర్శి తోట వెంకటేశ్వర్లు, నాజర్ వలి , షేక్ మెహబుబ్ బాషా , ఫణి శర్మ , కొత్తకోట ప్రసాద్ , చింతకాయల సాయి ,బద్రి , అంజి , స్టూడియో బాలాజీ , రాఘవులు , కుమారస్వామి , మల్లి , వెంకట్ , సుబ్బారావు, శ్రీకాంత్, పవన్ ,నాగభూషణం, రాసంశెట్టి బుజ్జి , సాగి నరసింహా తదితరులు పాల్గొన్నారు.